RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

Classified Ads English / Telugu
- బహిరంగ ప్రకటనలు
- లీగల్ నోటీసులు
- ఉద్యోగ
- వ్యాపార

Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices

సెల్: 9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :164 ‖ హైదరాబాద్ ‖ శుక్రవారం,జూలై 25, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

# పుట్టుకతో ప్రధాని మోదీ

# ఓబీసీ కాదు




- కులగణన.. 88 కోట్ల పేజీల్లో సర్వే డేటా
- ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదు
- దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే త్యాగాలు చేసింది
- తెలంగాణ మోడల్ అంటే ఏమిటో తెలిపేందుకే ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- దేశానికి ఒక దశ దిశను చూపించేలా ఈ కుల గణన సర్వే చేపట్టాం
- దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన ప్రక్రియ నిర్వహించాం

**న్యూఢిల్లీ**

"తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చింది" అని అన్నారు. పుట్టుకతో ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ ఓబీసీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదని కుండబద్దలు కొట్టారు. అయితే దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే - మిగతా3లో



## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు

- పేల్చిసిన భారత భద్రతా బలగాలు
- ఈ ఆపరేషన్‌లో అదుపులోకి మొత్తం ఆరు డ్రోన్లు
- వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజేఐ మావిక్ డ్రోన్‌లు
- భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బ



## భారత్-యూకే మధ్య కీలక ట్రేడ్ డీల్

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు
- ఇండియా, ఇంగ్లాండ్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం
- భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు
- ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుంది



## ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ

- 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పం
- భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దది
- "2024 - 25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది
- ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది
- రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?

- "మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది
- దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం
- విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం?
- ద ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ ప్రకటన




# రాష్ట్రంలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి



- అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం ఆదేశాలు
- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి
- భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి
- ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

**హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలో ఉన్న ఆయన సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండిపోయి వరద ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, - మిగతా3లో



## నాలుగోరోజూ సాగని చర్చ..

- ఉభయ సభలు వాయిదా
- ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గందరగోళం పరిస్థితులు
- బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన
- విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- పింఛన్లు అందించడం సామాజిక బాధ్యత
- పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పెన్షన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి
- పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నాం
- ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**హైదరాబాద్**

పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పెన్షన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. పింఛన్లు అందించడం సామాజిక బాధ్యత అని ఉద్ఘాటించారు. చేయూత పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క గురువారం - మిగతా3లో



## మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్.. పోలీసుల నోటీసులు

మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం
అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు
ఈ మేరకు మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి నివాసంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిట్లు జోరుగా ప్రచారం

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!



- సుక్మా జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులు
- 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారు
- 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారు

# సంపాదకీయం


## దేశంలో నిజంగా పేదరికం తగ్గిందా..?

కేంద్రంలో మోడీ అధికారం చేపట్టి పదకొండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, పేదరికం తగ్గిందని, జీడీపీ పెరిగిందని బీజేపీ నేతలు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలు మాత్రం మరోలా వున్నాయి. బీజేపీ చెబు తున్న అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఏడాది ఫోర్బ్స్ విడుదల చేస్తున్న నివేదిక చూస్తే తెలిసిపోతుంది. ఈ నివేదిక ప్రకారం మన దేశంలో 2014 లో 70 మంది బిలియనీర్లు ఉంటే, 2025 నాటికి మూడు రెట్లు పెరిగి 205 మంది అయ్యారు. వీరి సంపద 206 బిలియన్ డాలర్ల నుండి 941 బిలియన్ డాలర్లకు (రూ.15.60 లక్షల కోట్ల నుండి రూ.78 లక్షల కోట్లు) పెరిగింది. దేశ జీడీపీ రెండు రెట్లు పెరిగితే, వీరి సంపద నాలుగు రెట్లు పెరిగింది. మిలియనీర్లు 2.5 లక్షల మంది నుండి 7.96 లక్షలకు పెరిగారు. పన్నుల మినహాయింపు, బ్యాంకు రుణాల రద్దు తదితర రూపాల్లో దోచిపెట్టడం మూలంగా వీరి సంపద ఒకేసారి పెరిగిపోయింది. దేశ సంపద ఒక్కశాతం మంది దగ్గర 51 శాతం పోగుబడి మిగిలిన 99శాతం మంది దివాలా తీశారు. ఇదే బీజేపీ ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి. కార్పొరేట్ల అభివృద్ధి.ప్రజలది కాదు. నిన్నగాక మొన్న ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పేదరికం 5.3 శాతానికి తగ్గింది. మరోవైపు సరైన తిండి లేక 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. పేదరికం తగ్గితే, తిండి లేనివారు ఎలా పెరిగారు? అత్యంత పేదరిక దేశాల్లో రోజుకు 2.15 డాలర్లు (రూ.179.30) లోపు ఆదాయం వచ్చిన వారు పేదలు. మనలాంటి దేశాల్లో రోజుకు 3.15 డాలర్లు (రూ.262) ఆదాయం లేనివారు పేదలు. ఇది ప్రపంచ బ్యాంకు లెక్క. భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.137, పట్టణాల్లో రూ.233 మాత్రమే సంపాదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం చేసిన గృహ వినియోగదారుల సర్వే (హెచ్.సి.పి.ఎస్) తేల్చింది. అత్యంత పేద దేశాల్లో కన్నా మన దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి సంపాదన తక్కువ. ఈ లెక్కన గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 61 శాతం మంది పేదలే. పట్టణాల్లో 3.15 డాలర్లు కన్నా తక్కువ సంపాదిస్తున్న వారందరూ పేదలే.

కాబట్టి పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు చెప్పిన లెక్క తప్పు.

పేదరికం మూలంగా 52.6 శాతం మంది బాలలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం వంటి ఏదో ఒక రకమైన సమస్యతో బాధ పడుతున్నారని కుటుంబ ఆరోగ్య సర్వే చెప్పింది. 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారని ఇప్పుడు గణాంక శాఖ చెప్పింది. అందుకే కేంద్ర ప్రభుత్వం పౌర సరఫరాల ద్వారా 81.30 కోట్ల మందికి 2028 వరకు ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. ఈ 11 ఏళ్లలో కార్మికుల వేతనాలు 0.1 నుండి 1.1 శాతం మధ్య పెరిగాయి. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే. నిత్యవసరాల ధరలు మాత్రం 63 శాతం, విద్య, వైద్యం, ఇతర ధరలు 180 శాతం పెరిగాయని వినియోగదారుల ధరల సూచిక చెప్పింది. ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు పెరగలేదు. నిజవేతనాలు తగ్గాయి. ధరలు పెరిగాయి. మరి పేదరికం ఎలా తగ్గింది? ఈ వాస్తవాలను వదిలేసి నిటి ఆయోగ్ పేదరికం తగ్గిం దని చెప్పింది. దానినే ప్రపంచబ్యాంకు వల్లె వేసింది. పైవాస్తవాలను పరిగణించకుండా పేదరికం తగ్గిందని ప్రచారం చేయడం మోడీ ప్రభుత్వం ఆడుతున్న మరో పెద్ద అబద్ధం. 2014 నుంచి 2022 మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు 22.03 కోట్ల మంది నిరుద్యోగులు (యు.పి.ఎస్.సి, ఐ.బి.పి.ఎస్ వంటి సంస్థలు ప్రకటించిన ఖాళీ పోస్టులకు) దరఖాస్తు చేశారు. వారిలో 7,22,311 (కేవలం 0.3 శాతం) మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖాళీ పోస్టులే 9.64 లక్షలు. అంటే 11 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాల కన్నా నింపకుండా మిగుల్చుకున్న ఉద్యోగాలే ఎక్కువ. పహల్గాం సమయంలో అవసరమైన సైనికులు మన దగ్గర లేరని, లక్ష పోస్టులు ఖాళీగా ఉన్నాయని మాజీ సైనిక అధికారులు ఆందోళన చెందిన విషయం మనకు తెలుసు. రైల్వేలో 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి, ఎన్ఐటి వంటి ప్రసిద్ధ విద్యాసంస్థల్లో 56.18 శాతం బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల్లో 2014లో 17.3 లక్షల ఉద్యోగులు ఉంటే 2024 నాటికి 14.6 లక్షలకు కుందించబడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువతను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నది.

# పుస్తకాలయాలే ఆయన లోకం...



పుట్టడం, గిట్టడం సహజం. జీవించినంతలో సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం మానవ ధర్మం. కొంతమంది నిలిచిపోతారు అలాంటి వాటిలో... అయ్యంకి వెంకట రమణయ్య మాత్రమే తమ జీవితంలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసి తమ జీవితాన్నే ఫణంగా పెట్టి మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా ముఖ్యులు, గ్రంథాలయోద్యమం అనగానే గుర్తుకు వచ్చే పేరు ఆయనదే. "పుస్తకాలే ప్రాణంగా...పుస్తకాలయాలే లోకం"గా జీవించిన వ్యక్తి. గ్రంథాలయోద్యమ పితా మహుడుగా, జీవితాంతం గ్రంథాలయాల - అభివృద్ధి కోసం, అద్వితీయంగా, అనన్యంగా, అహర్నిశలూ, బహుముఖ స్థాపనకు తోడ్పడ్డాడు. సేవలందించిన గొప్ప వ్యక్తి అయ్యంకి. అయ్యంకి వెంకట రమణయ్య (1890–1979) గ్రంథాలయోద్యమ కారుడు, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకులు. గ్రంథాలయ సర్వస్వము అనే పత్రికను నిర్వహించారు. ఆయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పి గ్రంథాలయ పితా మహుడుగా పేరు గాంచారు. ఆయన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా 6 అనపర్తి నియోజక వర్గంలోని బిక్కవోలు మండంలో గల కొంకుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు వెంకటరత్నం, మంగమాంబ. తండ్రి వెంకతరత్నం గారు నీటిపారుదల 9 శాఖలో ఉద్యోగి. 1907లో ప్రముఖ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి లో భారత స్వాతంత్ర్య సమరంలో యువకులు పాల్గొనాలని ఇచ్చిన ఉత్తేజ పూరితమైన ఉపన్యాసాలు విని, చదువుకు స్వస్తి చెప్పి దేశ సేవకు జీవితాన్ని అంకితం చెయ్యటానికి 'రక్షాబంధనం 'కట్టుకొన్నారు. దేశంలోని పలు సమస్యలకు ముఖ్యకారణం అవిద్య, అజ్ఞానం అని గ్రహించి, అందరినీ విద్యా వంతులుగా, జ్ఞాన వంతులుగా చెయ్యాలని అందుకు గ్రంథాలయాల వ్యాప్తి అవసరమని భావించి ఆ ఉద్యమ వ్యాప్తికి కంకణం కట్టుకొన్నారు. 1910 లో బందరులో "ఆంధ్ర సాహిత్య పత్రిక"ను స్థాపించి, గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి, ప్రజలను చైతన్య వంతం చేశారు. 1914లో ప్రథమ ఆంధ్ర రాష్ట్ర గ్రంథ భాండాగార ప్రతినిధుల మహాసభలను విజయ వాడలో నిర్వహించారు. 1919, నవంబరు–14న, చెన్నైలో తొలి "అఖిల భారత పౌర గ్రంథాలయం" నుండి, ను స్థాపించి, మొదటి మహా సభను నిర్వహించారు. అలాగే 'గ్రంథాలయ సర్వస్వం' (త్రైమాసిక), 'ఇండియన్ లైబ్రరీ జర్నల్', 'కొరడా', 'ప్రకృతి', 'ది ఇండియన్ నేచురోపతి', 'సహకారం', 'దివ్యజ్ఞాన దీపిక' వంటి పత్రికలను కూడా నడిపారు. 1911లో విజయవాడలో రామమోహన గ్రంథాలయ విజయవాడలో ఆంధ్రదేశ గ్రంథ భాండాగార, ప్రతినిధుల గ్రంథాలయ మహా సభలు జరిపి భారత దేశంలో తొలిసారిగా గ్రంథాలయ సంఘాన్ని, 1915లో సంఘ పక్షాన గ్రంథాలయ సర్వస్వం పత్రికను స్థాపించడానికి తోడ్పడ్డారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించి, 1924లో ఆ సంఘ పక్షాన ఇండియన్ లైబ్రరీ జర్నల్ అనే ఆంగ్ల పత్రికను ప్రారంభించారు. 1934 – 1948 మధ్యకాలంలో గ్రంథాలయ యాత్రలను అపూర్వమైన స్థాయిలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో కార్యదర్శులు నిర్వహించారు. వీరి మూలంగా వందల సంఖ్యలో కొత్త గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. మూసి వేసినవి పునరుద్ధరించ బడ్డాయి. 1920, 1934లలో గ్రంథాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులు. నిర్వహించారు. ఆంధ్రదేశంలోని ప్రతి గ్రామం పర్యటించారు. అయ్యంకి అయ్యంకి వెంకట రమణయ్య, దేశంలో పూర్తిస్థాయిలో గ్రంథాలయాలను నెలకొల్పిన వ్యక్తిగా పేరు గడించారు. ఆంధ్రభాషాభివర్ధినీ మండలి, ఆంధ్రపరిషత్తు, కళాపీఠము, దివ్యజ్ఞాన చంద్రికామండలి అనే గ్రంథమాలలను స్థాపించి అనేక ఉత్తమ రచనలను తెలుగు పాఠకులకు అందించారు. గ్రంథాలయోద్యమంలో ఆయన సేవలను గుర్తించి, ఆయన సప్తతి మూత్సవ సందర్భంగా, గుడివాడలో 'సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపనాచార్య' బిరుదుతో సత్కరించారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించిన రోజును భారత గ్రంథాలయ సంస్థ గుర్తించి నేషనల్ లైబ్రరీ డే (జాతీయ గ్రంథాలయ వారోత్సవ దినం)"గా దేశమంతటా 1968 నుంచి ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ 1968 జరుపుకొను చున్నారు. ఆయన అనేక గ్రంథాలయ యాత్రలను నిర్వహించి, 'ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వవిద్యాలయం" అని చాటి చెప్పారు. భారత ప్రభుత్వం ఆయన గ్రంథాలయ సేవలకు స్పందించి 1972 లో 'పద్మశ్రీ'తో గౌరవించింది. గ్రంథాలయ పితామహ, గ్రంథాలయోద్ధారక గ్రంథాలయ విశారద, సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్టాపనాచార్య, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారు. 1977లో ప్రొఫెసర్ కౌలా అంతర్జాతీయ స్వర్ణపతకం పొందారు. ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు గ్రంథాలయ శాస్త్ర పరీక్షలో ఉత్తమ విద్యార్థికి అయన పేరుతో స్వర్ణ పతకం ఇస్తున్నది. 1979లో అయ్యంకి లైబ్రరీ కమిటీ ఏర్పడి ప్రతి సంవత్సరం ఉత్తమ గ్రంథాలయ కార్యకర్తను సత్కరిస్తోంది. ఆయన తండ్రి వెంకట రత్నం అయ్యంకిలో శ్రీ గంగా పర్వత, వర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. వెంకట రమణయ్య 1979, మార్చి 7న మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# సంతానలేమి సమస్యకు ఐవిఎఫ్ ప్రక్రియ వరం..!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచంలోని తొలి ఐవిఎఫ్ బేబీకి నేడు 47 ఏండ్లు పూర్తి అవుతున్నాయి. 25 జూలై 1978న ఇంగ్లాండ్‌లో ప్రపంచంలోనే తొలి 'ఐవిఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) బేబీ' అయిన "లూయిస్ బ్రౌన్" పుట్టి, సంతానలేమి సమస్యలు అనుభవిస్తున్న దంపతులకు ఒక నూతన శాస్త్రీయ ప్రక్రియకు ద్వారాలు తెరిచింది. నోబెల్ బహుమతి గ్రహీత "డా: రాబర్ట్ ఎడ్వర్డ్స్‌తో కలిసి "డా: ప్యాట్రిక్ స్టెప్‌టో" అను శాస్త్రవేత్త ఈ వినూత్న సంతాన సాఫల్య ఐవిఎఫ్ అనబడే మార్గాన్ని కనుగొనడం జరిగింది. ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం వేదికగా ఈ వినుత్న సంతాన సాఫల్య ప్రక్రియను కనుగొన్న ఎంబ్రియాలజిస్టులను (పిండ శాస్త్రవేత్తలు) గుర్తు చేసుకోవడం, ఇదే వైద్య విధానాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ, సంతానలేమి సమస్యకు తగిన పరిష్కారాలు చూపుతున్న ఎంబ్రియాలజిస్ట్ వైద్యులను సన్మానించుకోవడంతో పాటు ఈ సరి కొత్త పునరుత్పత్తి వైద్య సేవలను ప్రశంసించడం జరుగుతుంది. 2025 ప్రపంచ ఐవిఎఫ్ దినం ఇతివృత్తంగా "సైన్స్ ఆఫ్ లేఫ్, ఎథిక్స్, ఇన్నొవేషన్, అండ్ హోప్" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. 'ఐవిఎఫ్' అనగా 'ఇన్ విట్రో ఫర్టిలైజేషన్' అని అర్థం. 'ఇన్ విట్రో' అనగా 'ఒక గ్లాసులో' అని లేదా 'శరీరం బయట' లేదా 'ప్రయోగశాల'లో అని అర్థం చేసుకోవాలి. 'ఫర్టిలైజేషన్' అనగా 'ఫలదీకరణం' అని అర్థం. సాధారణంగా స్త్రీ గర్భంలోని ఎగ్స్ లేదా ఓవరీస్ (అండాశయం)తో పురుషుడి శుక్ర కణాలు లేదా స్పెర్మ్ కలిసి ఫరదీకరణం చెంది పిండం లేదా ఎంబ్రియో ఏర్పడడం వల్ల మహిళ గర్భధారణ జరుగుతుంది. స్త్రీ గర్భంలో జరగాల్సిన ఈ ఫలదీకరణాన్ని శరీరం వెలుపల ప్రయోగశాలలో చేయడాన్ని ఐవిఎఫ్ సంతాన సాఫల్య ప్రయోగ ప్రక్రియ అంటాం. ఎంబ్రియాలజిస్టులు అను శాస్త్రవేత్తలు సంతాన సాఫల్యం కోరుకునే దంపతులకు చెందిన ఆరోగ్యకరమైన శుక్ర కణాలు, ఎగ్స్ లేదా అండాశయం, ఎంబ్రియో లేదా పిండాలను జాగ్రత్తగా చూసుకుంటూ ఐవిఎఫ్ విధానంలో పిల్లల్ని కనడానికి ఆయా దంపతులకు వైద్య సలహాలు ఇవ్వడం జురుగుతుంది. నిజానికి ఎంబ్రియాలజిస్టులు తమ చేతుల్లో మరో శిశువుకు ప్రాణం పోస్తూ, ఐవిఎఫ్ ప్రక్రియలో సంతానం కలగడానికి కొత్త మార్గాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు. ఒకనాడు కొద్ది మంది దంపతులకు పలు కారణాల వల్ల సంతాన భాగ్యం ఉండేది కాదు. అలా సంతానం పొందలేని మహిళల్ని పౌర సమాజం 'గొడ్రాలా' అంటూ చిన్న చూపు చూసే ఆచారం నేటికీ గ్రామీణంలో కొనసాగుతున్నది. స్త్రీలతో పురుషుల పలు రుగ్మతల వల్ల సంతానలేమి సమస్యలు వస్తున్నప్పటికీ సంతానలేమి సమస్య స్త్రీ వల్ల మాత్రమే జరుగుతుందనే మూఢాచారం నేటికీ వాడవాడల్లో కనిపిస్తున్నది. 25 జూలై 1978న ప్రారంభమైన ఐవిఎఫ్ ప్రక్రియ నేడు విశ్వవ్యాప్తంగా అభాగ్య దంపతుల పాలిట వరంగా మారి, నేటి వరకు దాదాపు 8 మిలియన్ల శిశువుల జననాలకు కారణంగా సగర్వంగా నిలుస్తున్నది. సగటున ప్రతి ఆరుగురు దంపతుల్లో ఒక్కరికి సంతానాలేమి సమస్య బయట పడుతున్నది. సంతానం లేని దంపతుల వేదన వర్ణనాతీతం. సాధారణ పద్ధతుల్లో సంతానం కలగని దంపతులను ఎంపిక చేసుకొని వృంధ్యత్వం లేదా ఇన్‌ఫెర్టిలిటీ సమస్యలకు పలు మార్గాల్లో చికిత్సలు చేస్తూ వారి అంగీకారం మేరకు ఐవిఎఫ్ పద్ధతిలో ప్రయోగశాలలో ఫలదీకరణ ప్రక్రియను పూర్తి చేసి స్త్రీ గర్భంలోకి పిండాన్ని లేదా ఎంబ్రియోను చేర్చి, నవమాసాలు మోసిన తల్లి శిశువుకు జన్మను ఇస్తూ, ఆ కుటుంబంలోశాశ్వత సంతోష తోరణాలను కడుతుంది.

పురుషుల్లో తక్కువ శుక్ర కణాలు (స్పెర్మ్ కౌంట్) ఉండడం, శుక్ర కణాల మెబిలిటీ తక్కువగా ఉండడం, వెరికోసిల్, హార్మోన్ల అసమతుల్యత లేదా ఇంబ్యాలెన్స్, జన్యు రుగ్మతల వల్ల సంతానలేమిమసమస్య రావచ్చు. స్త్రీల్లో పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఓఎస్), ఎండోమెట్రియాసిస్, గొట్టంలా మూసుకుపోవడం లేదా బ్లాక్డ్ ట్యూబ్స్, ఒవ్యులేషన్ రుగ్మతలు, వయస్సు, హార్మోనల్ సమస్యల వల్ల మహిళలకు సంతానం కలగక పోవచ్చు. కొన్ని సందర్భాల్లో దంపతులు ఇద్దరి జీవనశైలి కూడా సంతానలేమి సమస్యలకు దారితీయవచ్చు. పొగ తాగడం, ఆల్కహాల్ అతిగా సేవించడం, స్థూలకాయం, మానసిక ఒత్తిడి, పర్యావరణ టాక్సిన్స్‌కు గురి కావడం లాంటివి కూడా సంతానం కలగక పోవడానికి కారణాలుగా నిలుస్తున్నాయి. దంపతుల మానసిక ఒత్తిడిని తగ్గించే టెక్నిక్స్ పాటించడం, తగిన వయస్సులో సంతానం కనడం, పునరుత్పత్తి సమస్యలను ముందస్తు గుర్తించడం, ఆరోగ్యకర పోషకాహారం తీసుకోవడం, బరువును నియంత్రించుకోవడం, పొగ తాగడాన్ని మానుకోవడం, పరిమితుల్లో ఆల్కహాల్‌ను సేవించడం లాంటి ముందు జాగ్రత్తలతో సంతానలేమి సమస్యల నుంచి బయట పడవచ్చు. ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం వేదికగా స్వచ్ఛంద సంస్థలు, సంతానోత్పత్తి పట్ల అవగాహనలు పెంచడం, ప్రజారోగ్య వ్యవస్థలు సమయానుకూలంగా సంతానోత్పత్తి పట్ల అవగాహన కల్పించడం, ఉచిత సంతానోత్పత్తి శిభిరాలు ఏర్పాటు చేయడం, వర్చువల్ వర్క్‌షాప్స్ నిర్వహించడం, సంతాన సాఫల్య వైద్యులను సన్మానించుకోవడం, ఐవిఎఫ్ చుట్టు అల్లుకొని ఉన్న అపోహలను తొలగించడం లాంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రయత్నాలు జరగాలి. ప్రతి జంట సంతానాన్ని పొంది ఇల్లంతా సంబరాల స్వర్గంగా మారాలి.

# పరమ పవిత్రం... శ్రావణ మాసం

చైత్రాది మాస గణనలో శ్రావణం, అయిదవది ఉత్కృష్ట మైనది. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం. ఈ నక్షత్ర యుక్త పూర్ణిమ కలది కావటం చేత ఈ మాసానికి శ్రవణము అనే పేరు వచ్చింది. శ్రీకృష్ణ భగవానుడు పుట్టిన మాసమిది హయగ్రీవ ఉత్పత్తి కూడా ఈ మాసంలోనే. గరుడుడు అమృత భాండాన్ని ఈ మాసంలోనే సాధించాడు. "వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే, జగత: పితరం వందే పార్వతీ పరమేశ్వరం "అని మహాకవి కాళిదాసు వాగర్థముల జ్ఞానానికై పార్వతీ పరమేశ్వరులను ప్రార్థించాడు. వాగర్థములవలె కూడియున్న పార్వతీ పరమేశ్వరులు జగజ్జనీ జనకులు. ఈశానాం సర్వ విజ్ఞానం. ఎల్లవిద్యలకు ఈశ్వరుడు పార్వతీ పతియే. అందుకే వేదం 'ప్రథమో దైవ్యో భిషక్' అని స్తుతిస్తున్నది. "అంత్యజో విధిమోనిపివా మూరో?వా, పండితోవా, పంచాక్షరీం జపేన్నిష్ఠో ముచ్యతే పాప పంజరాత్ " అని శివపురాణం తెలుపుతున్నది. పూజా సంస్కారాలు తెలియని వారునూ, వేదం తెలియని వారైననూ, మూరు?లూ, పండితులూ ఎవరైననూ, ఓం నమఃశివాయ అని పంచాక్షరీ జపం పఠిస్తే, సర్వపాపాలూ, కష్టాలూ, దు:ఖాలూ పటాపంచల వుతాయని శివపురాణం స్పష్టం చేస్తున్నది. "నభోమా సేతుయో మర్త్య: లింగం శైవం సమర్చయేత్, పశ్యేద్యా పూజితం దేవం, సాయుజ్యం సోనిధి గచ్ఛతి". లోకేశ్వరుడు, అభయంకరుడైన శంకరుని శ్రావణమాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసాయుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి. న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషే కించాలి. అందులకై మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమ వారమైనా శివుని పూజించి, నిరాహారం, ఉపవాసం లేక ఏకభుక్తం చేయాలి. చంద్రమా మనసో జాతః అంటే చంద్రుడు మనస్సుకు కారకుడు. శివుడి తలపైన నెలవంక ఉంటుంది. సోమవారాలు చంద్రునికి సంబంధించిన పాలు, బియ్యం, తెల్లని వస్త్రాలు దానం చేయడం వల్ల చిత్త చాంచల్యం నుంచి బయట పడ గలుగుతారు. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. బుద్ధిలో విశ్లేణశక్తి పెరుగు తుంది.

"సోమవారం వ్రతం కార్యం, శ్రావణీవై యథావిధి, శక్తేన్ పోషణం కార్యం, అథవా నిశి భోజనం". "సోమవారే చతుర్దశ్యాం, కృష్ణపక్షే విశేషిత:, శ్రావణే పూజయేర్లింగం, శ్రేయోర్థ" రాఘవార్చితం". ద్వాదశ మాసాల్లో శ్రావణం అత్యంత శ్రేష్ఠమైన పవిత్ర మాసం. వేసవి తాపంతోనున్న జీవకోటికి వర్షాలతో సేద తీరి ప్రాణం లేచి వస్తుంది. పాడి పంటలు, కూరగాయలు సమృద్ధియై పుష్పాలు, వృక్షాలు పచ్చదనంతో కళకళలాడుతూ, వింతశోభలు కూర్చుకుంటాయి. ఈకాలంలో. పూజాక్రతువులకు, దానధర్మాలకు, దాతలకు, భోక్తలకు అనువైన మాసమిది. సృష్టి, స్థితి, లయకారులైన జగజ్జనీ జనకులు పార్వతీ పరమేశ్వరులు ఈపరమపవిత్ర మాసంలోనే సృష్టికార్యాన్ని ప్రారంభించారని పెద్దల ఉవాచ. మానవ దంపతులుకూడా శ్రావణ మాసాన్ని శుభ దినాలుగా ఎంచుకుంటారు. అంతేగాక శ్రావణ మాసంలో, హిందూ పండుగలు అధికంగా ఉంటాయి. వారానికి ఉన్న ఏడు రోజులలో మాఘ మాసంలో ఆదివారాలు, కార్తీకమాసంలో సోమవారాలు, మార్గశిర మాసంలో లక్ష్మీ వారాలు మహిమాన్వితాలుగా ఉన్నాయి. ఆది, సోమ లక్ష్మీ వారాలు పోతే, ఇక మిగిలిన నాలుగు వారాల్లో మూడు వారాలు ఒక్క శ్రావణ మాసంలోనే మహత్తు కలవిగా ఎంచ బడుతున్నాయి. శ్రావణ మాసంలో శని వారాలు, మంగళ వారాలు, శుక్ర వారాలు ఎక్కువ నియమ నిష్ఠలను కోరేవిగా ఉన్నాయి. శ్రావణ సోమవారం శివారాధన, శ్రావణ మంగళవారం – గౌరీ పూజ, శుక్రవారం – వరలక్ష్మీ వ్రతం, శనివారం – విష్ణు పూజ, నాగుల చవితి, నాగపంచమి, గరుడ పంచమి, శ్రీకృష్ణ జన్మాష్ఠమి, పుత్రదైకాదశి, ఉపాకర్మ (యజ్ఞోపవీత ధారణం), రాఖీ పండుగ, హయగ్రీవ జయంతి, అజైకాదశి, పొలాల అమావాస్య, మొదలగు పండుగలు ఉండే శ్రావణమాసం లక్ష్మీపార్వతులకేగాక, హిందువులకు అత్యంత ఇష్టదాయకం. ప్రధానంగా ఈ మాసంలో మహిళలకు వరలక్ష్మీ వ్రతం, నూతన వివాహిత యువతులకు మంగళ గౌరీ వ్రతం ఆచరించే సాంప్రదాయం ఉంది. శ్రావణం దేవుడికి, భక్తుడికి అనుసంధానం కావించే మాసం. జలప్రియుడైన గంగాధరునికి దోసెడు నీటితో అభిషేకించి, పిడికెడు భస్మం పూసి, ఒకే ఒక్క మారేడు పత్రం సమర్పించి, కైమోడ్పులిడితే సంతుష్టుడై సర్వ భోగాలను సమకూర్చగలడని ప్రతీతి. బోలా శంకరుడు జల (గంగా) ప్రియుడు. ఈ నెల శుక్ర వారంతో శ్రావణ మాసారంభం కానుండగా, నెల రోజులపాటు వివిధ ఆలయాలలో, శివ పంచాయతనాలలో, ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. శివాలయాలలో అనునిత్యం మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సకృతావర్తన రుద్రాభిషేకాలు అష్టోత్తరాలు, లలిత సహస్రనామాలు పారాయణ కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. శ్రావణ, భాద్రపద మాసాలు వర్షాకాలం. ఈ కాలంలో వర్షాలు పడతాయి. అన్ని రకాల ఆహార పదార్థాలు తినకుండా జాగ్రత్త వహించాలి. శరీరంలో వేడి పుట్టించే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.



# నకిలీ విత్తులతో రైతులు చిత్తు

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంట లు వేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైనటువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపులపైన ఆధారపడుతుంటారు.అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వర్షాలు ప్రారంభం కావడంతో నిషేధిత బిటి 3 (లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటి 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ. 3000 లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవేకాక రైతులు పెట్టేటువంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన, కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతున్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రతి వానకాలం సీజన్‌లో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నకిలీ బిటి 3 విత్తనాల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవి మంచి విత్తనాలను తీసుకొచ్చినటువంటి రైతులు వారి పొలాల్లో నాటి కొద్దిరోజుల తర్వాత పూత ఖాతా రాకపోవడం వల్ల అవి నకిలీ అని గుర్తించి అధికారులకు సమాచారం ఇస్తున్నారు. పంట వేసిన తర్వాత దానికి కొంత పెట్టుబడి కూడా పెట్టడం జరుగుతుంది. మరి ఈ నకిలీ విత్తనాలను గుర్తించడానికి రైతులకు అనేక అవగాహన కార్యక్రమాలు పెట్టినప్పటికీ, చదువు లేనటువంటి వారు వాటిని గుర్తించలేకపోతున్నారు.ముందుగా వారు కొనే ప్రతి విత్తనానికి ఫర్టిలైజర్ షాపుల యజమానితో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన అనుమతులు పొందిన మంచి కంపెనీల గుర్తింపు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనాలి. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందినటువంటి లైసెన్స్ కలిగినటువంటి డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలి. స్థానికంగా ఉన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, ప్రభుత్వ వ్యవసాయ పనిముట్లు విత్తనాలు విక్రయించేటువంటి వారి వద్ద మాత్రమే విత్తనాలను తీసుకోవాలి. విత్తనాల బ్యాగును క్షుణ్ణంగా పరిశీలించి, దానిపైన ఉండే హాలో గ్రామ్ ఉందో లేదో సరిచూసుకొవాలి. ప్రతి బ్యాగ్‌కు బార్ కోడ్ ఉంటే దాన్ని స్కాన్ చేసినట్లయితే దాని పూర్తి వివరాలు మనకి కనిపిస్తాయి. విత్తన సంచి వెనక స్టిక్కర్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రైవేటు కంపెనీల విత్తన సంచుల వెనుక భాగంలో పచ్చరంగు ట్యాగ్ అంటే రూట్ ఫుల్ లేబుల్ అని, లేదా నీలి ట్యాగ్ ఆధారంగా సర్టిఫైడ్ సీడ్ అని గుర్తించాలి. పత్తి, మిరప వంటి విత్తనాలకు పచ్చ ట్యాగ్ ఉండేలా చూసుకోవాలి. ప్రతి ట్యాగ్ పైన లైసెన్స్ లార్డ్ నెంబర్ క్యూఆర్ కోడ్ ఉంటేనే అది నమ్మకమైన విత్తనంగా గుర్తించాలి. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ప్యాకింగ్ తేదీ, చెల్లుబాటు గల తేదీలను ముద్రించబడి ఉన్నాయా లేదా అనేది చూసుకోవాలి. అలా లేని వాటిని కొనొద్దు. ఇవే కాకుండా జీవసాంకేతికతను ఉపయోగించి జన్యు శాతం వంటి ప్రమాణాలు తప్పక మొలక శాతం 80 కంటే ఎక్కువ. జన్యు శాతం 98 కంటే ఎక్కువగా ఉండేలా చూడాలి. ఇలా చూసుకుని ఉన్నప్పుడే రైతులు నకిలి విత్తనాలు నుండి ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. లేకపోతే అధిక నష్టం వాటిల్లవచ్చు. అందుకే ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రైవేటు విత్తన విక్రయ కేంద్రాల పైన దాడులు జరిపి అవి మన్నికైనవా కావా అనేటువంటిది చూసుకోవాలి. వాటి తయారీ కేంద్రాలకు వెళ్లి విత్తనాలను పరీక్ష చేయాలి. పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే నకిలీ విత్తనాలను అరికట్టవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం, వ్యక్తులు పనిచేయాలి.

# మీడియా వాస్తవాలను వెలువరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా జూలై 24(వుదయం ప్రతినిధి): ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగ పరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయని తెలిపారు. కానీ, జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో,

వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొంతమంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు.

**కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు.**



ఖానాపురం జూలై 24(వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి ఎవెమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని భారీ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై డివైడర్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కంపెనీల నుండి రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకురావడంలో ప్రత్యేక శ్రద్ధ వహించింది కేటీఆర్ అని తెలుపుతూ చేనేత వర్గానికి అండగా రాష్ట్రంలో ఐటీ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ గా చేసిన ఘనత కేటీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, మండల యూత్ కార్యనిర్వాన అధ్యక్షుడు కోరే రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, జాటోత్ రమేష్, బందారపు శ్రీనివాస్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, సొసైటీ పర్సన్ మెంబర్లు దేవినేని వేణుకృష్ణ, ఆబోతు అశోక్ యాదవ్, సొంటి లక్ష్మణ్, నాయకులు వెజెల్ల కిసాన్ రావు, కాసా ప్రవీణ్, భూక్య వెంకన్న, వల్లెపు శ్రీను, రెడ్డి నాగార్జునరెడ్డి, బూస అశోక్, జాటోత్ సోదరులాల్, బొప్పిడి పూర్ణచంద్రరావు, జాటోత్ బాలు, ఎస్కే మౌలానా, ముద్దంగుల సంపత్, తరాల శ్రీను, బోడ పూలు, మర్రి రామస్వామి,లాదినేని ఎల్లయ్య, పోతరాజు కుమారస్వామి, గులాం, నజీర్, పసునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు వైద్య సహాయంగా రూ. 1.10 లక్షల చెక్కు పంపిణీ

చెన్నూరు, జూలై 24(వుదయం ప్రతినిధి): హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో దహేగాం మండలం, ఇట్యాల గ్రామానికి చెందిన రామిళ్ళ ప్రశాంత్ చికిత్స పొందుతున్నారు.

చికిత్సకు అవసరమైన డబ్బుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు నమోదు చేసుకోవడం జరిగింది. సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 1, 10, 000 చెక్కును ఎమ్మెల్యే సిర్పూర్ కార్యాలయ ప్రాతినిధి ద్వారా దుర్గం కిరణ్‌కు గురువారం పంపిణీ చేయడం జరిగింది.

# బీటీ రోడ్డు పనులు పరిశీలించిన సిర్పూర్ ఎమ్మెల్యే

సిర్పూర్, జూలై 24(వుదయం ప్రతినిధి): సిర్పూర్ టీ రైల్వే స్టేషన్ నుంచి ఎస్సీ కాలనీ వరకు జరుగుతున్న బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు గురువారం పర్యవేక్షించారు. వర్షాకాలంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచనలు చేశారు. వర్షా కాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పోకో 5జి మొబైల్ ట్రేస్ చేసి బాధితుడికి అప్పగింత

ఆసిఫాబాద్, జూలై 24(వుదయం ప్రతినిధి): వాంకిడి మండల కేంద్రంలోని మార్కెట్‌లో కమానకు చెందిన నాగోషి ఇస్తారి పోకో 5జి మొబైల్‌ని గత కొన్ని రోజుల క్రితం పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను ట్రేస్ చేసి బాధితునికి గురువారం అప్పగించారు. ఎవరిదైనా మొబైల్ పోతే వెంటనే సీఈఐఆర్‌లో కంప్లైంట్ చేయాలని ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ట్రేసింగ్‌లో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ నయీమ్‌ను అభినందించారు.

# కేటీఆర్ పుట్టినరోజు.. రాజన్నకు కోడె మొక్కులు

సిరిసిల్ల, జూలై 24(వుదయం ప్రతినిధి): సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం వేములవాడ రాజన్న గుడిలో బీఆర్ఎస్ నేతలు కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం చేస్తున్నట్లు నియోజవర్గ ఇన్ ఛార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నేత మనోహర్ రెడ్డిలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం.

**బిజెపిలో పలువురు చేరిక.**

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రానా.**



ఖానాపురం జూలై 24(వుదయం ప్రతినిధి): గ్రామాలను అభివృద్ధి చేయడం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన శీలం రాములు తో పాటు మరికొంతమంది బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రానా ఆధ్వర్యంలో కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రానా మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేయాలని నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్, మాజీ అధ్యక్షుడు ఆబోత్ రాజు,ప్రధాన కార్యదర్శులు సహదేవ్, అనుమతుల విజయ్, ఉపాధ్యక్షుడు కోడిమల్ల యాకస్వామి, నాయకులు లింగాబత్తుల యాకసాయన్న, సామ మల్లా రెడ్డి, కోరిటాల శ్రీనివాస్, బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పగలు సరే...రాత్రి సంగతేంటి..!



నారాయణపేట టౌన్ జూలై 24(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 13 కిలోమీటర్ల దూరానికి తరలించడంతో వివిధ గ్రామాల నుండి వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఆందోళన చెందుతున్నారు. పగలు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి కానీ రాత్రి వేళలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ పగలు సరే సంగతేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఆసుపత్రి ఉన్నప్పుడు మద్దూర్, దామరగిద్ద, పేరపళ్ళ చుట్టుపక్కల తండాలు, పగిడి మారి, వల్లంపల్లి, కర్ణాటక రాష్ట్రంలోని గుర్మిటికల్ తదితర గ్రామాల నుండి ఆసుపత్రికి వచ్చేవారు. ప్రస్తుతం ఆసుపత్రిని జిల్లా కేంద్రం నుండి తరలించడంతో పగలు బస్సులు నడిపిస్తున్నారు కానీ రాత్రి వేళలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో ఆటోకు వెళ్లాలంటే ఒక్కో ఆటకు 300 నుండి దాదాపు 400 రూపాయల వరకు ఆటో కిరాయి తీసుకుంటున్నారని పేదవారింత పెద్ద మొత్తంలో చెల్లించలేని పరిస్థితి దాపురించిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు రాత్రి 9 గంటల వరకే నడుస్తున్నాయని ఆ తర్వాత ఒక బస్సు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నామని పలువురు అంటున్నారు. కాగా రాత్రి వేళలో సైతం అత్యవసర సమయంలో పాత బస్టాండ్, కొత్త బస్టాండ్,పాత ఆసుపత్రి ఆవరణలో తదితర ప్రాంతాలలో అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని వివిధ గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వివిధ గ్రామాల నుండి ఆసుపత్రికి వచ్చే రోగులను కాపాడేందుకు వాహనాలను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. పగలు ఆసుపత్రి చేరేందుకు ఆర్టీసీ బస్సులు అనుకూలంగా ఉన్న రాత్రివేళలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పగలు సరే రాత్రి సంగతేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన మధిర స్విమ్మర్స్ అసోసియేషన్

**కట్ట మైసమ్మ పోతురాజు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు.**



మధిర జూలై 24 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కట్ట మైసమ్మ, పోతురాజు, అమ్మవార్ల విగ్రహాల వద్ద గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీళ్లతో చెరువు నుండి కలకలాడుతూ కనువిందు చేస్తుంది. ఈ సందర్భంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లపోతుల ప్రసాదరావు, జంగా శ్రీనివాస్ రెడ్డి, కటకం రాంబాబు, కట్ట పూర్ణచంద్రరావు, చల్లా సత్యనారాయణ, గండూరి రాంబాబు, రంగిశెట్టి శ్రీనివాసరావు, ఆవుల సంతోష్ కుమార్, ఊట్కూరు భాస్కరరావు, ఆదూరి అబ్రహం, దాచేపల్లి మురళీకృష్ణ, కంచి పోగు ఆదాం ఎస్.కె సుకూర్, షేక్ జానీ,ఇన్నెల్ రాము, తిరుపతి రెడ్డి, మార్తా శ్రీనివాసరావు గొల్లపల్లి శ్రీనివాసాచారి మేడ గోపీనాథ్ శీలం శ్రీనివాసరెడ్డి వేముల నవీన్ లింగంపల్లి అప్పారావు, సముద్రాల ఉపేందర్, శాఖమూడి బ్రహ్మయ్య, కొల్లి నరసింహారావు, ఏలూరి దుర్గాప్రసాద్, మాచర్ల శ్రీనివాసరావు, వందనపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**-ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**




బెల్లంపల్లి, జులై24 (వుదయం ప్రతినిధి) ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తాండూర్ మండల్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా మండల తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని అన్నారు. యుూఎస్పిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి, పిఆర్సి ని ప్రకటించాలని అన్నారు. పెండింగ్ డీఏ లను చెల్లించి, సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ, వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేసి ఉపాధ్యాయుల సర్దుబాటు జిఒ 25ను సవరించాలని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ప్రకాష్, దేవదాస్, శంకర్, మాణిక్ రావు, శ్రీనివాస్, రాజేష్, ఖగపతి, రామకృష్ణ, అశోక్ ,చంద్రశేఖర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి.



ధర్మసాగర్ జూలై 24(వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. ప్రతి తరగతిలోని పాఠ్యపుస్తకం, వర్క్ బుక్ లోని పాఠ్యాంశాలు సిలబస్ వారీగా సరియైన అమరికతో పూర్తి చేయాలని అన్నారు. అలాగే రోజువారి ఆన్లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. మండల విద్యాధికారి డాక్టర్ రామ్దన్, సర్వ శిక్ష అభియాన్ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మన్మోహన్ హాజరైన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తో గత రెండు నెలలుగా పాఠశాలలో జరుగుతున్న విద్యా విషయక అంశాలను, ఎఫ్ ఎల్ ఎన్, బేస్ లైన్ పరీక్షల ఫలితాలను సమీక్ష చేశారు. అలాగే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల గ్రంథాలయాలను బలోపేతం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాల విషయ నిపుణులు శ్యాంసుందర్ , నరేష్ తెలియజేశారు.

# గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస రావు




గద్వాల జూలై 24 (వు దయం ప్రతినిధి) గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ ఆకస్మిక%శీ%గా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ టీవీ కెమెరాల పనితీరుని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను, సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. ముఖ్యంగా రాత్రిపూట పోలీస్ విధులను పటిష్టం చేయాలని, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, బీట్ డ్యూటీలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చినా ఫిర్యాదు పై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు. పోలీస్ స్టేషన్‌లలో పరిశుభ్రత మరియు 5ఎస్ సూత్రాలను పాటించాల్సిన ఆవశ్యకతను చెప్పి, స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటి పచ్చదనం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టి. శ్రీనివాస్, టౌన్ ఎస్సై కళ్యాణ్ రావ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చింతలపాలెం మండల కేంద్రంలో**



చింతలపాలెం /హుజూర్నగర్ జులై 24 (వుదయం ప్రతినిధి): ఈరోజు చింతల పాలెం మండల కేంద్రంలో తెలంగాణ బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రేసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల. తారక రామారావు జన్మదిన వేడుకలను మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు మధిర. సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చింతలపాలెం బి. ఆర్.యస్. పార్టీ మాజి మండల అధ్యక్షులు. మోర్తాల వెంకటరెడ్డి. మాజీ. వైస్ ఎంపీపీ పోలినేడి. శ్రీనివాసరావు. చింతలపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు. కందుల రామకోటిరెడ్డి. మండల నాయకులు. తోటా శేషు. షేక్ మై బల్లి. పోటు వీరబాబు. సత్యానందం. కాకునూరి. గోవిందరెడ్డి. అమరబోయిన శ్రీనివాస్ రావు. ఎరబోలు. అంకిరెడ్డి. కందుల శ్రీనివాస్ రెడ్డి. చింతలచెరువు వెంకటేశ్వర్లు. గుజ్జుల. నరసింహారెడ్డి. గోపిరెడ్డి. శివారెడ్డి. మోర్తాల.నాగిరెడ్డి కందుల. శ్రీనివాస్ రెడ్డి. షేక్ హుస్సేన్ సాబ్. ఉప్పలపాటి. నరేష్. పల్లె. రమేష్ రెడ్డి చింతిరాల. శ్రీనివాస్. చింతిరాల.సైదులు. పేరుపొంగు. శ్రీను. యరబోలు. రామిరెడ్డి. షేక్. అబ్దుల్ ఖాదర్. షేక్. రసూల్. దొంగల సైదులు. చింతిరాల.బిక్షం. చింతిరాల. రవితేజ. షేక్ రియాజ్. తన్నీరు కొండలు. మునగ నరసింహారావు. భూక్య సక్రు. ఎరబోలు వెంకట అప్పారెడ్డి. కారంగుల వెంకయ్య. షేక్ ఉమ్మర్. షేక్. సిరాజ్. తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం.



మధిరజూలై 24 (వుదయం ప్రతినిధి): మండల పరిధి రాయపట్నం గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పై జిల్లా ఉద్యాన వట్టు పరిశ్రమ అధికారి ఎం వి మధుసూదన్ రైతులకు అవగాహన సదస్సు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని,చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ఆయిల్ పాము పంట ఒక ఎడారి పంటని ఎటువంటి పరిస్థితులను అయినా తట్టుకొని దిగుబడి ఇస్తుందని రైతులకు వివరించారు.ప్రస్తుతం మన రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాల వరకు సాగుతుందని ఇంకా 20 లక్షల ఎకరాలు సాగు అయినా కూడా మనం స్వయం సమృద్ధి అవ్వలేమని రైతులు పంట ధర తగ్గుతుందని ఎటువంటి భయాందోళన పెట్టుకోకుండా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపాలని అన్నారు. అంతేకాకుండా పంట ధరను రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె రికవరీ పర్సంటేజ్ ప్రకారం నిర్ణయిస్తుందని అన్నారు.ప్రభుత్వం 193 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది.

ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ, ఎస్టీ లకు 100 శాతం,బిసి లకు మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా, ఆయిల్ పామ్ మొక్కలకు, తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు మరియు డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి,కె. సాయి దీక్షిత్ , ఉద్యాన అధికారి ఏ విష్ణు, ఏఈఓ గురుమూర్తి, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రామ కృష్ణ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





జయశంకర్ భూపాలపల్లి జులై 24(వుదయం ప్రతినిధి) విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం కాటారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, గారేపల్లి సహకార పరపతి సంఘం ఎరువులు దుకాణం, జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రం, చిల్డ్రన్స్ పార్కు, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.గురుకుల పాఠశాలలో 9వ తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూరగాయలు ఓపెన్ గా ఉంచకుండా కప్పి ఉంచాలని సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను ఏ సబ్జెక్టు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. లెక్కలు పీరియడ్ జరుగుతుందని విద్యార్థులు తెలుపగా లెక్కలతో పాటు అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు.ఈ కార్యక్రమాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి బాబు, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ నాగరాజు ఎంపిడిఓ బాబు, వ్యవసాయ శాఖ ఈడీఏ శ్రీపాల్, ఎంపీవో వీరస్వామి తదితరులు. పాల్గొన్నారు.

# జిల్లాలో ఎరువుల కొరత లేదు రైతులు అపోహలు పడొద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 24(వుదయం ప్రతినిధి) జిల్లాలో ఎరువుల కొరత లేదు అని రైతులు అపోహలు పడొద్దు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు గురువారం గారేపల్లిలో నహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణం, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు అపోహలు పడొద్దని సూచించారు. ధరలు పట్టిక పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. పాస్ బుక్ లేని రైతులకు ఆదార్ కార్డు నమోదు ద్వారా ఎరువులు ఇవ్వాలని సూచించారు.అదేక్రమంలో జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని జతలు. కుడుతున్నారని, నెలకు ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. బట్టలు కుట్టుటలో మహిళలకు మెళకువలు నేర్పేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్డీఓకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.మరో వైపు చిల్డ్రన్స్ పార్కు పరిశీలించి చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చిన్నారుల పార్కును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి బాబు, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ నాగరాజు ఎంపిడిఓ బాబు, వ్యవసాయ శాఖ ఈడీఏ శ్రీపాల్, ఎంపీవో వీరస్వామి తదితరులు. పాల్గొన్నారు.

# పల్లె నుంచి పట్నం వరకు అన్ని స్థానాలను బిజెపి కైవసం చేసుకోవాలి.

**బీజేపీ మాజీ శాసనసభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ నాయకుడు వనాల శ్రీరాములు.**



ఖానాపురం జూలై 24(వుదయం ప్రతినిధి): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పల్లె నుంచి పట్నం వరకు అన్ని పదవులను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవాలని బిజెపి మాజీ శాసనసభ్యుడు ఓబీసీ మోర్చా జాతీయ నాయకుడు వనాల శ్రీరాములు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు రాదారపు అశోక్ అధ్యక్షతన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ నాయకుడు పాల్గొని మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి సలహా సూచన మేరకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి తండాకు గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులతో గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనిని బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులకు కులం కుశంగా వివరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. అలాగే ఎన్నికలు ఏ క్షణంలో వచ్చిన బిజెపి పార్టీ తరఫున పోటీ చేయడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పల్లె నుంచి పట్నం వరకు చేస్తున్న అభివృద్ధి పనులే బిజెపి పార్టీని గెలిపించడానికి పునాదులు వేస్తాయని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే బూత్ కమిటీలు పటిష్టంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ నాయకుడు బన్న ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శులు కాలకోటి సహదేవ్, అనుబతుల విజయ్, ఉపాధ్యక్షులు మండవ నరేష్, కోడిమల యాకస్వామి, గోలి అరవింద్ రెడ్డి, నాయకులు లింగాబతుల యాకసాయన్న, కోరిటాల శ్రీనివాస్, సామ మల్లారెడ్డి, బెల్లం రాజేందర్, నార్లపురం పాపయ్య, శీలం రాములు, రాపాక వెంకట నర్సయ్య, షేక్ ఖలీల్, బానోతు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జే ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు



హుస్నాబాద్ జూలై 24(వుదయం ప్రతినిధి): బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వృక్ష ప్రసాద దాత జే ఎస్ ఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మొదట భీమ దేవర పల్లి మండలం కొత్త కొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హుస్నాబాద్ లోని జెఎస్ఆర్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మమేకం అవుతున్న జే ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు జే ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.వృక్ష ప్రసాద దాత గా,వేసవి లో దాహార్తి నీ తీర్చుతూ బాటసారిల మన్ననలు పొందారు.ప్రతి సంవత్సరం కొత్త కొండ జాతరలో పర్యావరణ పరిరక్షణ కోసం ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమం చేస్తున్నాడని,రోడ్డు లేని పలు గ్రామాలకు సొంత నిధులతో మట్టి రోడ్లు వేపించారని అన్నారు.నిరుపేదలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పేదలకు తన వంతుగా అండగా నిలుస్తున్నారని అన్నారుజే ఎస్ ఆర్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని,బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆకాంక్షించారు.ఆయన అభిమానులు బీజేపీ నాయకులు ఆయా మండలాల్లో కేక్ కట్ చేసి జే ఎస్ ఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,జే ఎస్ ఆర్ అభిమానులు బారీ ఎత్తున పాల్గొన్నారు

# దేవాపూర్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





కాసిపేట జులై 24 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని దేవాపూర్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిన్నాన్న ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బొలు రమణ రెడ్డి ఆధ్వర్యంలో. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దేవాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంచిపెట్టారు అనంతరం కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దండవేణి చందు ,కైలాస్, గోనె రవి , అనంతరావు,

రెహమాన్, హైదరఖాన్ , పంబాల సంజీవ్ , వేటిల్లి నరేష్, శ్రీనివాస్, దుర్గం రాజేష్ , లక్ష్మణ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

**ఐసిడిఎస్ జిల్లా అధికారి డాక్టర్ నరేష్**






ధర్మపురి జులై 24(వుదయం విలేకరి):ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిర్వహణ జరుగుతున్నదని, అంగన్వాడి కేంద్రాలలో అన్ని రకాల వసతులు కల్పించారని, పిల్లలకి టీవీలో రైమ్స్ చూస్తూ పిల్లలు నేర్చుకుంటున్నారని, ఇంట్లో కూడా చక్కగా పాడుతున్నారని వాళ్ళకి ప్రీస్కూల్ యాక్టివిటీస్ లో తూర్పుదను కల్పిస్తున్నామని, ఐ సి డి ఎస్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా. నరేష్ అన్నారు.
ధర్మపురి ఐసిడిఎస్ ప్రాజెక్ట్,న్యూ హరిజనవాడ అంగన్వాడి కేంద్రం (4) లో ఆధ్వర్యంలో ప్రీస్కూల్ పిల్లలకు కలర్స్ పరిచయ కార్యక్ర మంలో భాగంగా గురువారం ఎల్లో కలర్ పరిచయం కోసం అంగ న్వాడి సెంటర్ ని మొత్తం పసుపు కలర్ లో ఉన్నటువంటి అన్ని రకాల వస్తువులు,పండ్లు కూరగాయలు, వాహనాలు అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసి పిల్లలకి వాటిని పరిచయం చేశారు.అలాగే మన తెలంగాణలో ఆషాడంలో అమ్మవారిని పూజిం చడం జరుగుతుంది, కాబట్టి పోచమ్మ బోనాలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ వాణిశ్రీ,సూపర్వైజర్ కుసుమ, అంగన్వాడి టీచర్లు,మాధవి లత,లక్ష్మి ,శ్వేత,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కనకతార సరిత హరీష్, ఆయా మల్లమ్మ,తల్లులు పాల్గొన్నారు.పిల్లల తల్లులు మాట్లాడుతూ ఇలా పరిచయం చేయడం వల్ల పిల్లలకి చాలా గుర్తుండి పోతుందని మంచి కార్యక్రమాలు అంగన్వాడి కేంద్రాల్లో జరుపుతు న్నారని అన్నారు.

# విద్యార్థులు ఇష్టంగా చదువుకుని మంచి ఫలితాలను సాధించాలని, అందుకు అవసరమైన వసతులను కల్పిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా , జూలై 24(వుదయం ప్రతినిధి): గురువారం శామీర్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి విజయ కుమార్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు ఎన్ని ఉన్నాయని హెడ్ మాస్టర్ ను అడిగారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్లు అవసరమని హెడ్ మాస్టర్ తెలుపగా, ఇంజనీర్లతో అంచనాలు వేయించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం సిలబస్ ఎంత వరకు అయినదని, భోజనం ఎలా ఉంటుందని, హెడ్ మాస్టర్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. అన్ని సౌకర్యాలు బాగున్నాయని, మధ్యాహ్న భోజనం కూడా బాగుంటుందని విద్యార్థులు సమాధానమిచ్చారు. కలెక్టర్ పాఠశాలనంతా కలియు తిరిగి పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులకు అర్థం కాకుండా గంటల తరబడి తరగతులు తీసుకోవడం కంటే వారికి సులువుగా సారాంశం అర్థమయ్యేలా ఎలా చెప్పాలనే అంశాలను గ్రహించాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘం రికార్డులు తనిఖీ





కాసిపేట జులై 24 (వుదయం విలేకరి) ఎరువుల తనిఖీ కోసం మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది అని అధికారులు తెలిపారు గురువారం మండల స్థాయి బృందం తహసిల్దార్ భోజన్న మండల వ్యవసాయ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం లో ఎరువుల పంపిణీనీ స్టాక్ రిజిస్టర్, బిల్స్ ఇతర రికార్డులను తనిఖీ చేశారు. స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేసి స్టాక్ వివరాలు తెలియజేయాలని, రైతులతో మాట్లాడుతూ అవసరం మేరకే ఎరువులు తీసుకోవాలని, ఎరువులు ముఖ్యంగా యూరియా అధికంగా వాడినట్లయితే చీడ పీడలు ఆశించే అవకాశం ఉందని, ఎరువులను పట్టా పాసు పుస్తకం లోని విస్తీర్ణం ఆధారంగా అందచేయాలని సూచించినట్లు తెలిపారు, డీలర్స్ యూరియా ఇతర ఎరువులను అధిక ధరలకు అమ్మవద్దు, అని అమ్మినట్లయితే అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యూరియాను అనధికార చర్యలకు వినియోగించవద్దని తెలిపారు

# ఆలయ నిర్మాణంకు సహకరించిన చందనగిరి దశరథం



వరంగల్, జూలై 24(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోని దేశాయిపేట సీకేఎం కాలేజ్ దగ్గర ఉన్నటువంటి శ్రీ దక్షిణ కాళీమాత దేవాలయంలో గురువారం రోజున అమావాస్య సందర్భంగా శాకాంబరి ఉత్సవాలలో భాగంగా దక్షిణ కాళీమాత అమ్మవారిని కూరగాయలు పండ్లు వివిధ రకాల కూరగాయలతో ఘనంగా విశేషాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. జై మాతాజీ దక్షిణ కాళీమాత కి జై అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లినట్లు చందనగిరి దశరథం తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కూలిన పై పెచ్చులు

కామారెడ్డి, జూలై 24(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రక్త నమూనాలు సేకరించే ప్రాంతంలో ఒక్కసారిగా పై పెచ్చు కూలి కింద పడింది. అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాకపోతే అటుగా వెళ్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. పురాతన భవనం కావడం, పైగా ఏకదాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## బోర్లం బసవేశ్వర ఆలయంలో భక్తులకు ఇబ్బంది

బాన్సువాడ, జులై 24(ఎ.ఎం.ఎస్): శ్రావణమాసం ప్రారంభం కావడంతో శ్రీ ఆదిభసవేశ్వర ఆలయాన్ని దర్శించుకోవడం ఒక ఆనవాయితీ.. శ్రావణమాసం మొదలు కావడంతో గుడిని సందర్శించిన భక్తులకు పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తుంది. గుడి ప్రదక్షిణ ప్రాంతం మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రతి శ్రావణమాసం మాత్రమే పనులు చేపట్టడం ఆలయ కమిటీకి అలవాటుగా మారింది. భక్తులు, ప్రజలు మరమ్మతులు త్వరగా చేయాలని కోరుతున్నారు.

# విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

డీఈవో యాదయ్య



బెల్లంపల్లి, జులై24 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంచిర్యాల డీఈవో యాదయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ కె అంజయ్య తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభిరుచులు, డిజిటల్ కంటెంట్ వినియోగం అరా తీశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలన్నారు. విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు ఆదేశించారు. అంతకుముందు తంగళ్ళపల్లి స్కూల్ కాంప్లెక్స్లో అమలవుతున్న ఉత్తమ విధానాలు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ అభ్యసం, హాజరు శాతం, విద్య ప్రమాణాల పెంపు వంటి విషయాల్లో చూపుతున్న పట్టుదల ఆదర్శంగా ఉందని అన్నారు. డీఈవో వెంట ఎం ఈ వో మల్లేషం, ఎంపిఓ అనిల్ కుమార్ ఉన్నారు.

# అక్షర ఉన్నత పాఠశాలలో వైభవంగా గ్రీన్ డే

## పచ్చదనం ప్రాధాన్యత చాటిన విద్యార్థులు




అలంపూర్ జూలై 24 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో "గ్రీన్ డే కార్యక్రమం" ప్రిన్సిపల్ యు.మహేందర్ ఆధ్వర్యం లో గురువారం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు ఆకుపచ్చ దుస్తులు ధరించి, పచ్చి కూరగాయలు, ఆకులు, ఆకుపచ్చ బెలూన్లతో పాఠశాల ఆవరణను హరిత వాతావరణంగా మలిచారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రీన్ డే ను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాలని సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించాలని ప్రిన్సిపల్ యు.మహేందర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.



మధిర జూలై 24 (వుదయం ప్రతినిధి) మాజీ కేంద్ర మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ముఖ్య అనుచరుడు జవ్వాజి ఆనందరావు నాయకత్వంలో 1,57,500 రూపాయల 3 చెక్కులు పంపిణీ.మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుక చౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసు తో చెక్కుల మంజూరయినవి. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మిత్రులు.ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు. రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో 1,57,500 విలువైన 3 చెక్కులను లబ్ధిదారులకు ఇల్లూరు కొండలు పెద్ద వెంకటేశ్వర్లు రూ 37,500, జిలుగుమాడు కోట ప్రియాంక రూ 60,000,వంగవీడు శ్రీహరి రూ 60,000 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుకా చౌదరికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్,భాద సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కె టి ఆర్ జన్మదినం సందర్భం గా పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



అలంపూర్ జూలై 24 (వుదయం ప్రతినిధి)ఐటీ రంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రమును ప్రథమ స్థానం లో నిలిపిన నవతరం నాయకుడు కేటీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్బంగా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలకు, పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణి చేశారు. ఈరోజు సందర్బంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ నవతరం నాయకుడు, ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అన్నారు. చిత్తశుద్ధి ఉన్న ఏకైక నాయకుడు, ఐటీ రంగంలో దేశంలోనే ప్రథమ స్థానం లో నిలిపిన నవతరం నాయకుడు అని అన్నారు. భవిష్యత్ లో మీ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, మీకు ఆయురారోగ్యాలు ఎల్లవేళలా చల్లగా ఉండాలి అని ఆకాంక్షిస్తు జోగులాంబ గద్వాల జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి టౌన్ మాజీ ప్రెసిడెంట్ వీరేష్, కొమ్ము రంగస్వామి, రేపల్లె చిన్న, వాబానగిరి రాజు, కె.రంగస్వామి, ఆనంద్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మొక్కలు నాటిన భర్త ఫుడ్ కమిషన్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

వెల్దండ జూలై 24 (వు దయం ప్రతినిధి)బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆమనగల్లు పట్టణంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ ది అన్నారు యువతకు కేటీఆర్ ఆదర్శప్రాయుడని అన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొమ్మగోని వెంకటయ్య గౌడ్, చంద్రమోహన్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, జంగిలి,ఆనంద్, జంగిలి ప్రవీణ్, ,అశోక్, భీమయ్య గౌడ్, శేఖర్ , నాగులు నాయక్, సుమన్ నాయక్, జోగయ్య ,ఎంఎస్ గౌడ్, కొండల్, వెంకట, రవికుమార్, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి



వెల్దండ జూలై 24 (వు దయం ప్రతినిధి) పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి పేర్కొన్నారు గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ , కార్యదర్శి గిరి ల తో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, రషీద్, పుల్లయ్య,కిష్టాలు, అమిత్, రాజు, మహేష్, దర్గయ్య, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



జన్నారం, జూలై 24(వుదయం విలేకరి) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ (రామన్న) పుట్టినరోజును బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల విజయ్ ధర్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన గురువారం జన్నారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తపాలాపూర్ గ్రామ అధ్యక్షుడు రమేష్ గౌడ్ ,పార్టీ సీనియర్ నాయకులు పందిరి రమేష్ , నర్సయ్య , రవి పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

బాల్కొండ, జూలై 24(వుదయం ప్రతినిధి): వేల్పూర్ మండలం జాన్కంపేట గ్రామంలో గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రంగు అనిల్, కాంగ్రెస్ నాయకులు కలిసి మొక్కలు నాటడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి ముందట ఐదు మొక్కలు చొప్పున నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జేమ్స్ గంగారెడ్డి, సౌడ శ్రీనివాస్, రంగు కిషోర్ గౌడ్, సౌడ జయరాజ్, ఆశన్న గారి సురేష్, పెద్దోళ్ల వినోద్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

జుక్కల్, జూలై 24(వుదయం ప్రతినిధి): వేల్పూర్ మండల కేంద్రంలో గురువారం కేటీఆర్ బర్త్డే సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నేతలు కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి పండ్లను పంపిణీ చేసినారు. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



జన్నారం, జూలై 23(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం జన్నారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వారు కేకును కట్ చేసి మాజీ మంత్రి కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్,నాయకులు భరత్ కుమార్,ఫజల్ ఖాన్,సత్యం, రెడ్డి,దాసరి శ్రీను,నర్సా గౌడ్, నర్సింహులు, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోత్స్న ఎంబీబీఎస్ చదువు పూర్తి ఖర్చులను మేమే భరిస్తాం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి జులై 24(వుదయం ప్రతినిధి) కాటారం మండల కేంద్రానికి చెందిన గంట వెంకటస్వామి కూతురు గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు కోసం అవసరమయ్యే ఖర్చును తామే భరిస్తామంటూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రకటించారు. గురువారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఎంబీబీఎస్ చదువుతున్న గంట జ్యోత్స్నను కలిసి చదువుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ తన జన్మదినం సందర్భంగా చేసే కార్యక్రమాలు బీద ప్రజల ఆకలి తీర్చేలా ఉండాలని, వారి కళ్లలో ఆనందం కనబడాలని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో బాగంగానే తాము జ్యోత్స్న కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. అయితే కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న గత జనవరి మాసంలోనే తన ఎంబీబీఎస్ చదువుకు సాయం చేయాలని కోరుతూ పేదరికం డాక్టర్ కలలకు అడ్డమని పలు పత్రికల్లో సోషల్ మీడియాలో కథనాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో తాము సైతం బీద బిడ్డకు అండగా నిలువాలని ప్రెస్‌మీట్‌లు నిర్వహించామని తెలిపారు. కానీ ఈ నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఓట్లు వేసిన దుద్దిళ్ల కుటుంబం బీద బిడ్డ విషయంలోస్పందించలేదన్నారు. ఇన్ని రోజులు దుద్దిళ్ల కుటుంబం స్పందిస్తుందని వేచి చూశామని, కానీ పేదల కష్టాలు, ఆకలి వాళ్లకు అవసరం లేదని, కేవలం ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి ఓట్లు వేయించుకోవడం తప్ప ఇంకేది అవసరం లేదని అర్థం అయిందన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం వేస్తే ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఓ పేద కుటుంబంలో జరిగే పెండ్లికో, ఎవరైన చనిపోతనో, గరీబు బిడ్డ చదువులో నయా పైసా సాయం చేయలేదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి ఎన్నికల్లో కాటారం మండల ప్రజలు ఆ కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తుంటారని, అలాంటి మండలానికి చెందిన ఓ బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ఇక్కడ మనం ఓట్లు వేసి అధికారం ఇస్తే ధన్వాడలో ఒకటి, హైదరబాద్‌లో నాలుగు అద్దాల మేడలు నిర్మించుకుని ఆనందంగా ఉంటున్నారే తప్ప మన ఆకలి కష్టాలను పట్టించుకోరన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేండ్ల తర్వాత ఓ బీద బిడ్డ తన చదువుకు సాయం చేయాలని కోరడం, అదీ కాటారం కేంద్రంగా దాతల కోసం ఎదురుచూడటం దుద్దిళ్ల కుటుంబానికే అవమానమని ఆయన అన్నారు. ఓట్ల సమయంలో పేదలపై చూపించే ప్రేమ అధికారంలోకి వచ్చిన తర్వా త ఎందుకు చూపించడం లేదన్నారు. తన తండ్రి ఆశయాలను నెరవేర్చుతానంటూ ప్రతిసారి మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే తన తండ్రి ఆశయాలు ఏంటో ఇప్పటి వరకు చెప్పలేదని, నియోజకవర్గ ప్రజలను చీకట్లో ఉంచడమే తండ్రి ఆశయమా అని ఆయన అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన తాను తన తల్లి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని పదేండ్లుగా సాయం చేస్తున్నానని, సేవ చేయడం అంటే కన్పించాలే కానీ మాటల్లో కాదని ఆయన హితవు పలికారు. ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నిస్తే తనను అంతం చేయాలని చూస్తున్నారని, తాను చనిపోయే వరకు సమాజం కోసమే పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తాను మాట్లాడితే కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ బీసీలు దుర్భాషలాడుతూ మాట్లాడుతున్నారని, తనను తిట్టే సమయాన్ని ఇలాంటి బీదబిడ్డలకు సాయం చేయమని మంథని ఎమ్మెల్యేను అడుగాలని ఆయన సూచించారు. అదేక్రమంలో గంట జ్యోత్స్న, ఎంబీబీఎస్ విద్యార్థి మాట్లాడుతూ తాను ఎన్ని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటున్నానో అలాంటి పరిస్థితులు మరొకరికి రాకుండా చూసుకుంటానని ఎంబీబీఎస్ విద్యార్థి గంట జ్యోత్స్న అన్నారు. తన చదువుకు అవసరమైన ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు రుణపడి ఉంటానని, ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ వృత్తిలో చేరిన తర్వాత భవిష్యత్‌లో తనలాంటి వాళ్లకు ఎలాంటి కష్టాలు రాకుండా సాయం అందించేందుకు కృషిచేస్తా. తన కష్టాలను, పేదరికాన్ని గుర్తించి ముందుకు వచ్చి తన కల నెరవేర్చేందుకు సాయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ జక్కు హర్షిని, నాయకులు జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాసరావు, అలీమ్ ఖాన్, వంశీధర్ రావు, రమేష్, ఆన్కారీ ప్రకాష్, మోహన్ రెడ్డి, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.


# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ జూలై 24 (వుదయం ప్రతినిధి) శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను ఎమ్మెల్యే విజయుడు గురువారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా వారి పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారని ఆలయాల కార్యనిర్వహణాధికారి ఆర్ పురంధర్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..

ఎస్సై చంద్రశేఖర్...



అన్నపురెడ్డిపల్లి, జులై 24: (వుదయం ప్రతినిధి) మండల ప్రజలు సైబర్ నేరగాలకి అప్రమత్తంగా ఉండాలని గురువారం పత్రికా సమావేశంలో ఎస్సై చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వ అధికారుల పేరు చెప్పు డబ్బులు ఇవ్వమని అడుగుతున్నారని పోలీస్ స్టేషన్ కి సమాచారం వచ్చింది. మండల ప్రజలు ఫోన్ కాల్స్ ద్వారా వచ్చిన అపరిచిత వ్యక్తులకు మీ డేటాను గాని, ఓటీపీలు గాని, తెలియజేయకుండా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు...

# ఉద్రిక్తత.. యువకుడి మృతదేహంతో ధర్నా

పాలేరు, జూలై 24(వుదయం ప్రతినిధి): నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నిన్న పైనంపల్లి వాగులో గల్లంతైన సిద్దెల ఆదిత్య మృతికి ఒక కుటుంబమే కారణమంటూ మృతుడి బంధువులు ఆరోపించారు. వారు సదరు కుటుంబం ఇంటి ముందు గురువారం మృతదేహంతో ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంతోష్ ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వారు వినకపోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం



కల్వకుర్తి జూలై 24 (వు దయం ప్రతినిధి) పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువారం మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అమావాస్య బోజనాలు ఏర్పాటు చేశారు. ప్రతి నెల అమావాస్య రోజున సుమారు 400 మందికి బోజన ప్రసాదం పంపిణీ చెయ్యడం జరుగుతుందని నిర్వహణ కమిటీ సభ్యులు సంబు ముత్యాలు, గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడూరు కృష్ణయ్య,ఆర్యవైశ్య కమిటీ,సంఘం సభ్యులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, వేరుశనగ రికార్డ్ గ్రేటర్ అసోసియేషన్ సభ్యులు, కిరణం అసోసియేషన్ సభ్యులు ఆర్యవైశ్య అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనంలో అన్నదానం



మధిర జూలై 24 (వుదయం ప్రతినిధి) మదర్ థెరిస్సా సేవాసదనంలో కంభంపాటి శ్రీనివాసరావు,స్వాతి దంపతుల కుమార్తె నాగ జానకి మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మధిర సేవాసమితి ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని మదర్ థెరిస్సా సేవాసదనంలో అనాథలకు అభాగ్యులకు అన్నదన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా నాగ జానకికి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులుమాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేసేలా స్ఫూర్తి నివ్వడం గొప్ప విషయమని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు ఉపయోగపడాలని కోరారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజులు, పెళ్లిరోజులు కార్యక్రమాలకు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్,నేరేళ్ల శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసరావు, కోనానరసింహారావు, పసుమర్తి నాగేశ్వరరావు, వట్టే సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర లో లింగాల కమల్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.



మధిర జూలై 24 (వుదయం ప్రతినిధి)

మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు.జన్మ దిన వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చిత్తారునాగేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, వైవి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, ధీరావత్ మాధవి, భోగ్యం ఇందిర, బొగ్గుల భాస్కర్ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, యన్నంశెట్టి వెంకట అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, చావా వేణు, కూన నరేందర్ రెడ్డి, కపిలవాయి జగన్ మోహన్ రావు, రేడపంగి ప్రసాద్, కటికల సత్యనారాయణరెడ్డి, పరిశ శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, చీదిరాల రాంబాబు, డోకుపర్తి సత్యంబాబు, సూర్యదేవర శ్రీనివాసరావు, షేక్ ఖాదర్ నాగులవంచ రామారావు,లంకె మల్ల నాగేశ్వరావు, కోట కోటేశ్వరరావు,షేక్ మౌలాలి,చావ వేణు,కందుకూరి నాగ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కలిసిన జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జి. వినయ్ కుమార్



గద్వాల జూలై 24 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని జిల్లా నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్ జి. వినయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## చంటి పిల్లాడితో వాగు దాటుతున్న దంపతులు

ములుగు, జూలై 24(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా మంగపేట మండలం బొమ్మాయిగూడెంలో వర్షాకాలం వచ్చిందంటే వాగు కష్టాలు తప్పడం లేదు. వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సిందేనని వాపోతున్నారు.

గురువారం జ్వరంతో బాధపడుతున్న ఏడాది బాబుతో ప్రమాదకరంగా దంపతులు వాగు దాటుతున్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో కాజ్ వే కొట్టుకుపోయింది. అధికారుల నిర్లక్ష్యంతోనే బొమ్మయిగూడెం గ్రామస్తుల ఇబ్బందులు పడుతున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**యూఎస్పిసి డిమాండ్..**



దమ్మపేట,జూలై 24(వుదయం ప్రతినిధి): ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా గురువారం దమ్మపేట మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో గౌరవ తాసిల్దార్ శ్రీ బి. భగవాన్ రెడ్డి కి మెమోరాండం సమర్పించడం జరిగింది.

విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు సత్వరమే రెన్యూరేషన్ ఇప్పించాలి, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ గారి ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రి కీ అందజేయాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుఎస్పిసి సంఘాల నాయకులు ఆర్. రమేష్ కుమార్, హనుమంతరావు, ఆర్ ప్రసాద్ జె.సురేష్ కొండలరావు, అత్తిలి శ్రీను, బి. వినోద్ కుమార్ వీరాస్వామి, ఎమ్. భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 24(వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళు నిర్మాణంలో వేగం పెంచాలని తెలిపారు. కాటారం డివిజన్ లోని పైలెట్ మండలాల్లో అన్ని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, లబ్ధిదారులకు అవగహన కల్పించాలని తెలిపారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15వ తేది వరకు అన్ని దరఖాస్తులు విచారణ పూర్తి కావల్సి ఉందని స్పష్టం చేశారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని, నీటి నిల్వల వల్ల దోమల విస్తరణను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.


## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఆటో యూనియన్ అధ్యక్షుడు హబీబ్ పాషా**



బెల్లంపల్లి,జూలై 24(వుదయం ప్రతినిధి): తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని ఆటో డ్రైవర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గురువారం తాండూరు ఐబీలో మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు హబీబ్ పాషా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల రాష్ట్రంలో సుమారు ఏడూ లక్షల ఆటో కార్మికులకు గొడ్డలి పెట్టుగా మారిందని దింతో ఇప్పటి వరకు 87 మంది ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్న స్పందించని ప్రభుత్వ పెద్దలు ఆర్టీసీకి అదనంగా 200 కోట్లు వచ్చాయని పండగ చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని ఆరోపించారు. మా ఆటో కార్మికుల రక్తాన్ని చెమటగా మార్చి ప్రభుత్వ ఖజానాకు పన్నుల రూపంలో సంవత్సరానికి 15 లక్షల కోట్ల రూపాయలు ఇస్తున్న మాకు పది వేల కోట్ల రూపాయలతో సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని వేసుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, నెలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటివి హామీ ఇచ్చారన్నారు. 18 నెలలు గడిచినా ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే కేబినెట్ సమావేశంలో తమ సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే స్థానిక ఎలక్షన్లలో ఆటో కార్మికుల సత్తా ఏంటో చూపిస్తామని అయినా స్పందించకపోతే ఆటో కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ అన్ని కార్మిక సంఘ నాయకులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చాంద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి కొత్త శంకర్, కార్యనిర్వాహక సభ్యుడు ఆశుం అలీ, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసీల్దార్ పుల్లారావు



అన్నపురెడ్డిపల్లి జూలై 24(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని మండల తహసీల్దార్ పుల్లారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకు వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు.అలాగే, రహదారులు మరియు కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రసవానికి సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు..

## పాఠశాలలో రెండు కంప్యూటర్ లు చోరీ

తాండూరు, జూలై 24(వుదయం ప్రతినిధి): తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ఉన్నత పాఠశాలలో రెండు కంప్యూటర్లు చోరీకి గురయ్యాయి.

గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి కంప్యూటర్లు ఎత్తుకెళ్లారు. ఒక కంప్యూటర్‌ను పాఠశాల ఎదురుగానే పడేసి వెళ్లారని ఎంఈవో వెంకటయ్య గౌడ్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

వికారాబాద్, జూలై 24(వుదయం ప్రతినిధి): వికారాబాద్ జిల్లా ధరూర్ మండలంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పట్లొళ్ళ శ్రీకాంత్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పండ్లు, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జోగులాంబ హుండీ ఆదాయం రూ.72,50,619



అలంపూర్ జూలై 24 (వుదయం ప్రతినిధి) శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపు నందు శ్రీ స్వామి వారి హుండీ ద్వారా రూ. 9,76,819, శ్రీ అమ్మవారి హుండీ ద్వారా రూ. 62,32,658, అన్నదాన సత్రము హుండీ ద్వారా రూ.41,142 మొత్తం కలిపి రూ.72,50,619 ఆదాయం వచ్చినది. ఈ హుండీ లెక్కింపు నందు విదేశీ కరెన్సీ, 20 గ్రాముల మిశ్రమ బంగారు, 380 గ్రాముల మిశ్రమ వెండి వచ్చాయి. ఈ హుండీ ఆదాయం 120 రోజులకు సంబంధించినది. ఈ హుండీ లెక్కింపు సహాయ కమీషనర్, దేవాదాయ శాఖ, మహబూబ్ నగర్ జిల్లా మదనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది.

ఈ హుండీ లెక్కింపు నందు ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు గోపాల్, జగన్ మోహన్ నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, నాగశిరోమణి, కే. జయ రాముడు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫిషియో సభ్యులు, ఆలయ అర్చక , సిబ్బంది, వివిధ సేవా సంస్థలకు చెందిన వారు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



అన్నపురెడ్డిపల్లి, జులై 24 : (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.భవిష్యత్ తెలంగాణ ఆశాకిరణం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్బంగా కెసిఆర్ ప్రభుత్వం లో మంత్రి గా తెలంగాణ బ్రాండ్ ని విశ్వావ్యాప్తం చేసిన కేటీఆర్ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలు మరింత సేవ చేసేందుకు ఆ భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు...

## పంచాయతీ కార్యదర్శి కోసం మండల సూపర్డెంట్ పర్వీనా ని కలిసిన ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్



చెన్నరావుపెట జూలై 24(వుదయం ప్రతినిధి): పంచాయతీ కార్యదర్శి కోసం మండల సూపర్డెంట్ పర్వీనా ని కలిసిన ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి పంచాయతీ కార్యదర్శిని లేక ఒక సంవత్సరం నుండి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు జిల్లా డిపిఓ దృష్టికి తీసుకెళ్లాగా గతంలో పంచాయతీ కార్యదర్శిని నియమించిన కూడా అతను వీధుల్లో చేరలేదు కావున మళ్లీ మండల అధికారులను సాంప్రదించి మా గ్రామానికి పూర్తిస్థాయి అధికారిని నియమించాలని కోరడమైనది ఇట్లు కొర్ర మోహన్ నూనె తిలక్ జరుపల ప్రవీణ్ మెరుగు లెనిన్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

వైద్యాధికారి డాక్టర్ సరోజ



చెన్నరావుపెట. జూలై 24(వుదయం ప్రతినిధి): విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందరర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది పుష్ప, సురేందర్, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, జులై24 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ఆసుపత్రులలో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, రోగులకు అందించే చికిత్సలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీ ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు పట్టికలను పరిశీలించి పాఠశాలలో వంటశాల అవసరం తెలుసుకొని మంజూరు చేయాలని తెలిపారు. 10వ తరగతి 2 బ్యాచ్ల విద్యార్థులకు స్వయంగా పాఠాలు నేర్పించి వారి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మౌళిక సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమున్న మూత్రశాలలను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేవాపూర్లోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి భోజనశాలను సందర్శించి పద్దతి ప్రకారంగా విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ఆర్.ఓ. ప్లాంట్ను పరిశీలించి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. మల్కపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, అధికారులకు పలు సూచనలు చేశారు. రేకులగూడ ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. మురుగునీటి వ్యవస్థ, ఇంకుడు గుంత ఏర్పాటు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గ్రామంలోని బావిని పరిశీలించి బావికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి చుట్టూ ఫెన్సింగ్తో ఎవరు లోనికి రాకుండా పైన కప్పు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్, ఆశ్రమ పాఠశాల ప్రత్యేక అధికారి నీరటి రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు.

బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా బర్త్ డే వేడుకలు.
రక్తదానం చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.






భూపాలపల్లి జూలై 24(వుదయం ప్రతినిధి): ఓజీ మంత్రి వర్యులు,భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఏమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి .భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్ని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రక్తం దానం చేసి, అనంతరం కేక్ కట్ చేసి, కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం గండ్ర జ్యోతి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.గణపురం మండలం, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు ఆధ్వర్యం లో చెల్పూర్ బస్ స్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కేటీఆర్ గారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్ని, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరియు భారత రాష్ట్ర సమితి పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటూ ఆ దేవుని ప్రార్థిస్తూన్నా.మరి కేటీ రామారావు ఈరోజు చాలామంది నాయకులకు కొడుకులు ఉంటారు కానీ తండ్రి తగ్గ తనయుడిగా పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రం సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించిండు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా కేటీఆర్ అదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్ కీలకమైనట్టు వంటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అదేవిధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రీస్ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర యొక్క రూపు రేఖలు మార్చినటువంటి గొప్ప నాయకుడు.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విశ్వ నగరంగా కావడానికి ఎంతో కృషి చేశారు. నేను ఈ మధ్యకాలంలోనే అమెరికా పర్యటన చేసి వచ్చిన అమెరికా కంటే కూడా మన హైదరాబాదేం తక్కువ కాదు అమెరికాలో ఒక పట్టణం లో రెండు హై టవర్స్ ఉంటాయి. కానీ మనం ఈరోజు హైదరాబాద్లో వెస్ట్ సైడ్ పోతే మొత్తం కూడా పెద్ద పెద్ద ఆకాశాన్ని అందుకునేటువంటి టవర్లు ఉన్నాయి. ఈరోజు హైదరాబాదు అనేక పారిశ్రామిక రంగాలకు సెంటర్ పాయింట్గా ఈరోజు ఎంతో మందికి ఉపాధిని ఇచ్చేటువంటి కార్యక్రమాలు ఆయన 10 సంవత్సరాల కాలంలో ఎంతో చొరవ చూపెట్టి ప్రపంచంలో అనేక పెద్ద సంస్థ లైనట్టువంటి మైక్రోసాఫ్ట్ గాని, గూగుల్ గాని అదేవిధంగా ఎన్నెన్నో పెద్ద సంస్థలన్నీ కూడా హైదరాబాద్ తీసుకొచ్చి, అదేవిధంగా ఫార్మా రంగంలో కూడా ఎన్నో పెద్ద పరిశ్రమలు ఇక్కడ తీసుకురావడంతో పాటు ఒక పెద్ద సిటీ ఉండాలి అని ఒక ఫార్మా సిటీని కూడా పెద్ద మొత్తంలో ల్యాండ్ సేకరించి పరిశ్రమలు పెట్టడానికి ఎంతో ముందు చూపునటువంటి నాయకుడు మన వరంగల్ జిల్లాలో కూడా కాకతీయ టెక్స్టైల్ పార్కును ఈరోజు మన ప్రాంతం నుంచి భీమండికి అదేవిధంగా ఎక్కడెక్కడకు మహారాష్ట్ర, బొంబాయి ప్రాంతాల్లో కెళ్ళి ఉద్యోగాలు చేసుకోవడం ఎందుకు మన బిడ్డలు మన దగ్గర చేసుకోవాలని ఉద్దేశంతోటి ఒక మెగా టెక్స్ టైల్స్ ఏర్పాటు చేశారు.మన భూపాలపల్లి పట్టణాన్ని కూడా వారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రిగా ఉండి దాదాపు ఒక 50 కోట్ల రూపాయలు తోటి డ్రింకింగ్ వాటర్ సమస్య గురించి గానీ, ఈరోజు మన ప్రాంతంలో ఉండేటువంటి వాళ్లకు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణాలు గానీ మార్కెట్లో అవసరాలు పెరుగుతా ఉంటే ఎక్కడికక్కడ మరి కూరగాయల వెజిటెబుల్ సెంటర్ పెట్టుకోడానికి గాని ఇట్లా అనేక కార్యక్రమాలు భూపాలపల్లి యొక్క దిశను దశను మార్చినటువంటి నాయకుడు. మనకు మెడికల్ కాలేజ్ రావడానికి కూడా ప్రత్యేక చొరువ తీసుకొని అది వచ్చే వరకు చూసినటువంటి నాయకుడు.భూపాలపల్లి లో ట్రాఫిక్ని దృష్టిలో పెట్టుకొని ఒక బైపాస్ రోడ్డు రావడానికి కూడా సహకరించినటువంటి నాయకుడు మన కేటీఆర్ .మరి యువకుడుగా మరి యువకుల్లో యువకుడిగా పెద్దల్లో పెద్దవాడిగా అందరిలో అందరివాడిగా ఉండి ప్రసంశలు పొందుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషం.

మీ అందరూ కూడా పాల్గొని అన్ని దానాల కంటే మిన్న రక్తదానమే మిన్న అని నేడు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్ని రక్త ధానం చేసిన మీ అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేశారు. అదే విధంగా ఈ నెల 27 తేదీన శ్రీ కేటీఆర్ భూపాలపల్లి నియోజక వర్గాన్నికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంను విజయ వతం చేయాలని కోరారు.

# ఘనంగా కే టీ ఆర్ జన్మదిన వేడుకలు





దమ్మపేట, జూలై 24(వుదయం ప్రతినిధి): బి, ఆర్, యస్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరవటం జరిగింది .నాయకులందరితో కలిసి ఆయన కేక్ కట్ చేశారు అనంతరం ఇటీవలే ప్రమాదవశాత్తు మొద్దులగూడెం గ్రామికి చెందిన పార్టీ కార్యకర్త తంగెళ్లముడి పోలయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సెల్ విభాగానికి చెందిన తన్నీరు మహేష్ ,దేవులపల్లి ప్రవీణ్ ,వెన్నెపల్లె రఘురాం(అశ్వారావుపేట బాబు మనవడు) పంపిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషంట్ లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,మాజీ వైస్ ఎంపీపీ, దారా మల్లికార్జునరావు,దారా యుగంధర్,మాజీ సర్పంచ్ నరసింహా రావు,అంకత ఉమా మహేశ్వరరావు,రావుల శ్రీను,జలగం వాసు,తుమ్మల లక్ష్మణ్ రావు,ఉపాధ్యక్షుడు గాజుబోయిన ఏసు,కాశీని శ్రీను, బుడే,మహేష్,వల్లేపు నాగేశ్వరరావు,సాంబయ్య,గుమ్మడపు విష్ణు,అబ్దుల్ జిన్నా,గండికోట లక్ష్మయ్య,జలగం మనోజ్ కుమార్,సోడెం గంగరాజు,బాలు గోపి,ఇప్పా శేషాద్రి,ఆటో శ్రీను,రాంబాబు, పందేటి శ్రీను,కిన్నెర నాగరాజు,దారా జనార్ధన్,మండవ సత్య,ఇలప్రోలు పాశం ప్రసాద్,ఆళ్ల జంగం,,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత గా ఉండాలి

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, జూలై 24(వుదయం జిల్లా ప్రతినిధి) : హాస్టల్ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తరగతులు సందర్శన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా తమకు మరికొన్ని పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందని విద్యార్థులు చెప్పడంతో వెంటనే పాఠ్య పుస్తకాలు అందించాలని ఎంఈవో ను ఆదేశించారు. మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. స్టోర్ రూంలో ఉన్న నిత్యావసరాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో సరిపోను నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కూరగాయలను ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు తాజాగా, వేడిగా, రుచికరంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం ను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ, దామెర ఎంపీడీవో కల్పన, ఏటిడివో రూపాదేవి, ఏవో నాగ సాగర్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.



నర్సంపేట జూలై 24(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. వారు మాట్లాడుతూ ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ , నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవుని మట్టి విడిచినా, మనువాద మైలు దాటలేదు



పెద్దపల్లి జిల్లా: జూలై, 24 (వుదయం) ప్రతినిధి:"మాదిగనన్నాక మూతికి ముంత, ముడ్డికి కమ్మ, ముఖానికి మసి, చేతికి గంట కట్టారు. ఊరి చివర నన్ను ఒంటరిగా ఉంచారు. ఓ మానవునిగా పుట్టిన నన్ను అంటరాని వాడిని చేశారు. నన్ను శాపగ్రస్తుడిగా, అపవిత్రుడిగా చిత్రీకరించారు. నన్ను చీకటి గదిలో మరిచిపోయే చెత్తపెట్టెలా వదిలేసారు" అంటూ ఓ దళిత యువకుడు కన్నీటి కంటితో తన గళాన్ని వినిపించాడు."మా తాతకు, మా నాన్నకు, మాకూ అన్నిటికీ ఒకే వంతు. బ్రాహ్మణవాదం మమ్మల్ని మట్టిలో నూరేసింది. మేము పెళ్లి చేసుకుంటే మా భార్యలను మూడు రాత్రులు అయ్యగార్లకు అప్పగించాలి . మా పిల్లలను అమ్మోర్లుగా పేర్కొని ఊరంతా వాడుకునేలా చేశారు. వారు ఇల్లు కట్టుకుంటే పునాదుల్లో మాదిగ బిడ్డ బలికావాలి అని రాశారు. ఇది మనిషికి న్యాయమా?" అని ప్రశ్నిస్తున్నారు."ఒకడు తల నుండి పుట్టాడట బ్రాహ్మణుడు, మరొకడు భుజాలనుండి క్షత్రియుడు, ఇంకొకడు కడుపునుండి వైశ్యుడు, చివరికి శూద్రుడు కాళ్ళ నుండి పుట్టాడట. ఇది మానవసమాజమా? లేక మృగ సంస్కృతియా? ఈ కల్పిత భేదాల వెనక ఉన్న నీచ మనుగడ ఎవరిది?" అని మానవతా వాదులు ఎదురు ప్రశ్నిస్తున్నారు."చదువు నేర్పినవాడు మిషనరీవాడు %-% బాపనోడు కాదు. బట్టలు ఇచ్చినవాడు క్రైస్తవుడే బ్రాహ్మణుడట కాదు. జబ్బు చేస్తే మందులు పెట్టినవాడు దేవుడికన్నా మానవతా వాది. మేము కూర్చోవాలన్నా హక్కులేదు. ఆస్తి సంపాదించుకోవాలన్నా మనుగడ లేదు. ఇదేనా ధర్మం?" అంటూ మాదిగ యువత ఆవేదనతో గళమెత్తుతోంది."మా జన్మ పాపమా? మేము ఈ దేశపు బిడ్డలం కదా? మాకు పౌరహక్కులుండవా? మాకు మనిషిగా బ్రతికే హక్కు కల్పించని వ్యవస్థకి, ధర్మం పేరుతో దళితులను పీడించే తత్వానికి ఇక శ్మశానమే సరైన గమ్యం" అని గళమెత్తుతున్నారు."దళితుడి జీవితాన్ని మానవత్వం లేని మృగాల్ని బలిచేసేందుకు వేదిక చేసిన వాడెవడు?"ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నేటి సమాజంపైనే ఉంది.

# జిల్లా జాయింట్ సెక్రటరీ గా ఖాదర్.



సత్తుపల్లి జూలై 24 (వుదయం ప్రతినిధి ) వైరాలో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్ కే ఖాదర్ బాబా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఏనుగు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు గా మురారి ప్రధాన కార్యదర్శిగా మైసా పాపారావులను ఏకగ్రీవంంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జర్నలిస్టు సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ.జర్నలిస్టులు పాషా బి.వి. రామారావు గురువయ్య ప్రెస్ మీడియా బ్యూరో రామారావు దేవా నిమ్మగడ్డ శ్రీకాంత్ మునీర్ బట్ర శ్రీనివాస్ సతీష్ సుఖ భోగి రాము కోట అశోక్ ఐ శ్రీను బురాన్ అప్పారావు నల్లంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కిట్లను అందజేసిన ఎమెల్సీ శంభీపూర్ రాజు...



కుత్బుల్లాపూర్, జులై 24,(వుదయం ప్రతినిధి),బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్టే స్మైల్ కార్యక్రమంలో భాగంగా శంభీపూర్ లోని కార్యాలయంలో కేసీఆర్ కిట్లను తల్లి బిడ్డలకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అందజేశారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఅర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలు



బెల్లంపల్లి, జులై 24 (వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తాండూరు ఐబీ ఏరియాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్గా నిలపడంలో విశేష కృషి చేసిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దత్తుమూర్తి, తాజా మాజీ ఎంపీపీ ప్రణయ్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పురుషోత్తం గౌడ్, నాయకులు ఎలుక రాం చందర్, దత్తత్రేయరావు, మద్దిబోయిన అర్జున్,జాడి పోశం, మాసాడి శ్రీరాములు, గట్టు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## అడ్డంగా బుక్కైన మింత్రా.. రంగంలోకి దిగిన ఈడీ..?




ఈ కామర్స్ రంగంలో మింత్రా దూసుకపోతుంది. బట్టలకు సంబంధించి అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌లకు గట్టి పోటీనిస్తుంది. అయితే మింత్రాపై ఈడీ కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది. రూ. 1,654.35 కోట్ల రూపాయల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను ఉల్లంఘించినందుకు మింత్రా తో పాటు దాని అనుబంధ కంపెనీలు, డైరెక్టర్లపై ఈడీ కేసు నమోదు చేసింది.ప్రస్తుతం ఏదీ కొనాలన్న ఆన్‌లైన్‌లోనే. బట్టల నుంచి ప్రతి చిన్న వస్తువు వరకు ఇంట్లోనే బుక్ చేయడం కామన్‌గా మారింది. ప్రజల అవసరాలకు తగ్గట్లుగా ఇప్పటికే ఎన్నో ఈ కామర్స్ సైట్లు పుట్టుకొచ్చాయి. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మింత్రా వంటి యాప్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

గత కొంత కాలంగా బట్టలకు సంబంధించి మింత్రా దూసుకపోతుంది. బట్టలు అనగానే నెటిజన్స్ ఎక్కువగా ఈ యాప్‌నే యూజ్ చేస్తున్నారు. దీంతో ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వంటి వాటికి గట్టి పోటీ ఇస్తుంది. ఈ క్రమంలో మింత్రాపై ఈడీ కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. మింత్రా ఫెమా ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తుంది. రూ. 1,654.35 కోట్ల రూపాయల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను ఉల్లంఘించినందుకు మింత్రాతో పాటు దాని అనుబంధ కంపెనీలు, డైరెక్టర్లపై ఈడీ కేసు నమోదు చేసింది. మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎఫ్‌డీఐ నిబంధనలను ఉల్లంఘించి..మల్టీ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు ఈడీ చెబుతోంది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా బెంగళూరు జోనల్ కార్యాలయంలో కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. హోల్‌సేల్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నామనే కారణంతో మింత్రా రూ. 1654.35 కోట్ల విలువైన ఎఫ్‌డీఐని అందుకున్నట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. అయితే ఎక్కువ ఉత్పత్తులను వెక్టర్ ఈ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మింత్రా విక్రయించింది. ఆ తర్వాత వెక్టర్ కస్టమర్లకు అమ్మింది. ఇక్కడ వెక్టర్ కూడా మింత్రా అనుబంధ సంస్థ కావడం గమనార్హం. నిబంధనల ప్రకారం.. హోల్‌సేల్ మోడల్ కింద పనిచేసే కంపెనీలు తమ వస్తువులలో 25శాతం వరకు మాత్రమే తమ అనుబంధ సంస్థలకు విక్రయించొచ్చు. మింత్రా మాత్రం తన అమ్మకాలలో 100శాతం వెక్టర్ ఇ-కామర్స్‌కు అమ్మేసింది. ఒకే గ్రూప్‌కు చెందిన సంస్థకు 100శాతం విక్రయాలు జరపి.. మింత్రా ఫెమా నిబంధనలను ఉల్లంఘించిందని ఈడీ ఆరోపించింది. నిజానికి హోల్‌సేల్ వ్యాపారం చేసే సంస్థలు నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అందించకూడదు. రిటైలర్లకు లేదా ఇతర వ్యాపార సంస్థలకు హోల్‌సేల్‌గా అమ్మాలి. అయితే మింత్రా మాత్రం తన అనుబంధ సంస్థ ద్వారా నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అమ్మింది. ఇది ఫెమా ఉల్లంఘనల కిందకు వస్తుందని.. అందుకే కేసు నమోదు చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ కేసుపై మాత్రం మింత్రా ఇంకా స్పందించలేదు.



## 6 గంటల ప్రయాణం 2 గంటల్లోనే..

దేశంలో రహదారులు మరింత మెరుగవుతున్నాయి. ప్రయాణంలో ఎలాంటి అలసట, ఇబ్బంది లేకుండా సరికొత్త ఎక్స్‌ప్రెస్ వేలు అందుబాటులోకి తీసుకువస్తోంది కేంద్ర ప్రభుత్వం. అతి తక్కువ సమయంలోనే ప్రయాణాన్ని పూర్తి చేసేలా రహదారులను రూపొందిస్తోంది. ఢిల్లీ నుండి డెహ్రాడూన్ వరకు 210 కి.మీ. పొడవైన కొత్త ఎక్స్‌ప్రెస్‌వే ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా ఉత్తర భారతదేశంలోని అనేక నగరాల ముఖచిత్రాన్ని కూడా మారుస్తుంది కేంద్ర ప్రభుత్వం. రూ. 13,000 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వే.. భారత్‌మాల ప్రాజెక్టులో ఒక భాగం. ఇది ప్రయాణ సమయాన్ని 6.5 గంటల నుండి కేవలం 2.5 గంటలకు తగ్గిస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వేను నాలుగు భాగాలుగా నిర్మిస్తున్నారు. మొదటి దశ ఢిల్లీ నుండి బాగ్‌పత్ వరకు 32 కి.మీ ఎలివేటెడ్ విభాగం. దీనిని ఇప్పుడు కేవలం 25 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. రెండవ దశ బాగ్‌పత్ నుండి సహారన్‌పూర్ వరకు 118 కి.మీ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్. ఇందులో 60 కి పైగా అండర్‌పాస్‌లు, 4 ఇంటర్‌ఛేంజ్‌లు ఉంటాయి. మూడవ దశ సహారన్‌పూర్ బైపాస్ నుండి గణేష్‌పూర్ వరకు 40 కి.మీ ఆరు లేన్ల రహదారి. ఇది పర్యాటకం,

నివాస అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. నాల్గవ దశ గణేష్‌పూర్ నుండి డెహ్రాడూన్ వరకు 19.5 కి.మీ. పొడవు. రాజాజీ టైగర్ రిజర్వ్, శివాలిక్ కొండల గుండా వెళుతుంది. దాత్ కాళీ దేవి సొరంగం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు డెహ్రాడూన్‌లో మెట్రో ప్రాజెక్ట్ కూడా రెండు దశల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది. హరిద్వార్-ఋషికేశ్ (32 కి.మీ), నేపాలీ ఫామ్-డెహ్రాడూన్ (41 కి.మీ) మార్గాల్లో మొత్తం 73 కి.మీ. పొడవైన లైన్ నిర్మిస్తున్నారు. అలాగే జాలీ గ్రాంట్ విమానాశ్రయ విస్తరణ కూడా ప్రారంభమైంది. ఇది అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచుతుంది. ఈ ప్రాంతం అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది.

## సరిహద్దులు దాటుతున్న యూపీఐ..




PayPal అనేది ప్రపంచవ్యాప్తంగా డబ్బు పంపడానికి, స్వీకరించడానికి మిమ్మల్ని అనుమతించే ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థ. ఇది డిజిటల్ వాలెట్‌గా పనిచేస్తుంది. మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్‌ను లింక్ చేయడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.. సరిహద్దుల మీదుగా డబ్బు పంపడాన్ని UPI తో కిరాణా సామాగ్రికి చెల్లించినంత సులభతరం చేయాలని PayPal కోరుకుంటోంది.

బుధవారం, భారతదేశంలోని UPI తో సహా ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద డిజిటల్ వాలెట్లు, చెల్లింపు వ్యవస్థలను అనుసంధానించే ప్రపంచ చెల్లింపు వేదిక "PayPal World"ను ప్రారంభించడం ద్వారా కంపెనీ ఆ దిశలో ఒక పెద్ద అడుగు వేసింది. భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో UPI సంచలనం సృష్టిస్తోంది. దేశంలో UPI ద్వారా లావాదేవీలు వేగంగా పెరుగుతున్నాయి. కూరగాయల కొనుగోలు నుంచి ఆన్‌లైన్ షాపింగ్ వరకు ప్రతి చోట యూపీఐ చెల్లింపులు కొనసాగుతున్నాయి. ఇంతలో గ్లోబల్ పేమెంట్ కంపెనీ పేపాల్ PayPal వరల్డ్‌ను ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం ప్రపంచంలోనే అతిపెద్ద చెల్లింపు వ్యవస్థలు, డిజిటల్ వాలెట్‌లతో కనెక్ట్ అవ్వడం. దీనితో భారతీయ వినియోగదారులు ఇప్పుడు PayPal ద్వారా యూపీఐని ఉపయోగించి సరిహద్దు దాటిన చెల్లింపులను సులభంగా చేయవచ్చు. ఈ కొత్త వ్యవస్థను భారతదేశంలోని NPCI ఇంటర్నేషనల్, టెన్‌పే గ్లోబల్, మెర్కాడోపేగో, వెన్మోల సహకారంతో ప్రారంభించారు. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2 బిలియన్ల మంది వినియోగదారులు చెల్లింపులు చేయడం, డబ్బు బదిలీ చేయడం గతంలో కంటే సులభం అవుతుంది. ఇది క్రెడిట్ కార్డులు లేదా ఇతర ఛానెల్‌ల అవసరాన్ని తొలగిస్తుంది.

ఇది చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తుంది. వివిధ దేశాలలో ప్రతి యూపీఐ యాప్‌ను ప్రారంభించాల్సిన అవసరం ఉండదు. ఈ ప్లాట్‌ఫామ్ పేపాల్, వెన్మో మధ్య ఇంటర్ఆపరేబిలిటీని అందించడం ద్వారా ప్రారంభమవుతుంది. దాని ప్రారంభ ప్రయోగంలో UPI కూడా చేర్చబడుతుంది.

## భగ్గుమంటున్న వెండి ధరలు..

### వారికి మాత్రం పండగే



ఒకప్పుడు బంగారానికి ప్రత్యామ్నాయంగా, 'పేదల బంగారం'గా మాత్రమే పేరుగాంచిన వెండి, ఇప్పుడు తన నిజమైన విలువను చాటుకుంటోంది. కోవిడ్ మహమ్మారి ప్రారంభమైన నాటి కనిష్ట స్థాయిల నుంచి వెండి ధరలు ఏకంగా 3.5 రెట్లు పెరిగి, బంగారాన్ని కూడా అధిగమించాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ పెరుగుదల తాత్కాలికం కాదు. దీర్ఘకాలికంగా వెండి ధరల ర్యాలీ కొనసాగే అవకాశం ఉంది. దీనికి ప్రధానంగా ఐదు కారణాలు దోహదపడుతున్నాయి. ఒకప్పుడు "పేదల బంగారం"గా పేరు పొందిన వెండి, ఇప్పుడు దూసుకుపోతోంది. కొవిడ్ కనిష్ట స్థాయిల నుంచి 3.5 రెట్లు పెరిగిన వెండి ధరల వెనుక, పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, సరఫరా కొరత వంటి ఐదు కీలక కారణాలున్నాయి. ఆధునిక యుగంలో వెండి కేవలం నగలు, నాణేలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక కీలక పారిశ్రామిక లోహంగా మారింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్ తయారీలో వెండి విస్తృతంగా వినియోగించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులపై పెరుగుతున్న ఆందోళనలు, పునరుత్పాదక ఇంధన వనరుల పట్ల ఆసక్తి సోలార్ రంగానికి భారీ ఊతం ఇస్తున్నాయి. సోలార్ ప్యానెళ్లలో వెండి ఒక వాహకంగా ఉపయోగపడటంతో పాటు, ఈవీల్లోని అనేక ఎలక్ట్రానిక్ భాగాలలోనూ దీనిని వాడతారు. ఈ రెండు రంగాలు వేగంగా విస్తరిస్తుండటంతో, వెండికి డిమాండ్ ఊహించని విధంగా పెరుగుతోంది. వెండి ఉత్పత్తికి కొన్ని పరిమితులున్నాయి. ఇది ఎక్కువగా రాగి, సీసం, జింక్ వంటి ఇతర లోహాల తవ్వకాల సమయంలో ఉప-ఉత్పత్తిగా లభిస్తుంది. అందువల్ల, ప్రత్యేకంగా వెండి కోసం గనులను తవ్వడం తక్కువ. ప్రధాన లోహాల ఉత్పత్తి తగ్గితే, వెండి సరఫరా కూడా ప్రభావితమవుతుంది. ప్రస్తుతం ఉన్న గనుల్లో ఉత్పత్తి ఖర్చులు పెరగడం, కొత్త గనుల ఏర్పాటుకు సమయం పట్టడం సరఫరాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం వెండి ధరల పెరుగుదలకు ముఖ్య కారణం. చరిత్రలో బంగారం, వెండి ద్రవ్యోల్బణం నుంచి రక్షణ కవచాలుగా పనిచేశాయి. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు లేదా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పుడు, పెట్టుబడిదారులు తమ సంపదను రక్షించుకోవడానికి భౌతిక ఆస్తుల వైపు మొగ్గు చూపుతారు. వెండి తన విలువను నిలబెట్టుకోవడంలో, కొన్నిసార్లు ద్రవ్యోల్బణాన్ని మించి రాబడులను ఇవ్వడంలో సమర్థతను చూపింది. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నందున, వెండి ఒక సురక్షితమైన పెట్టుబడిగా ముందుకు సాగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిల్వర్ ఈటీఎఫ్‌లు, వెండి కాయిన్స్, సిల్వర్ బార్స్ కొనుగోలులో రిటైల్, సంస్థాగత పెట్టుబడిదారుల ఆసక్తి బాగా పెరిగింది. పారిశ్రామిక వినియోగం, రిటైల్ వినియోగం రెండూ పెరగడం పెట్టుబడిదారులను ఆకట్టుకుంటోంది.

## సానుకూల సంకేతాలతో మార్కెట్ దూకుడు

అమెరికా, జపాన్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పం దం వార్తలతో ఆసియా మార్కె ట్ల నుంచి అందిన సానుకూల సంకేతాల నడుమ బుధవారం మన ఈక్విటీ మార్కెట్ దూకుడు ప్రదర్శించింది. బ్యాంకింగ్, ఆయిల్ రంగాల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 539.83 పాయింట్లు లాభపడి 82,726.64 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సూచీ 599.62 పాయింట్ల లాభంతో 82,786.43ని తాకింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద క్లోజయింది. హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ఒక దశలో 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకినా చివరికి 1 శాతం లాభంతో ముగిశాయి. ఎస్‌బీఐ జారీ చేసిన క్యూఐపీ సూపర్ డూపర్ హిట్టయింది. ఇష్యూ ప్రారంభమైన తొలి రోజే నాలుగింతలకుపైగా సబ్‌స్క్రైబ్ అయింది. ఈ క్యూఐపీ ద్వారా రూ. 25,000 కోట్లు సమీకరించాలని ఎస్‌బీఐ భావించగా, ఇష్యూ ప్రారంభమైన కొద్ది సేపటికే రూ. 1.12 లక్షల కోట్లకు బిడ్స్ అందాయి. ఇందులో మూడింట రెండు వంతుల బిడ్స్ విదేశాల నుంచి వచ్చినట్టు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చెప్పారు. ఎస్‌బీఐ ఆర్థిక పునాదులపై మదుపరులకు ఉన్న నమ్మకానికి ఈ క్యూఐపీ సబ్‌స్క్రిప్షన్ ఒక ఉదాహరణ అన్నారు. ఎల్ఐసీతో సహా అనేక సంస్థలు ఈ ఇష్యూ కోసం బారులు తీరాయి.

## దక్షిణాఫ్రికా కంపెనీపై నాట్కో ఆసక్తి

NATCO
Natco Pharma Limited

హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే నాట్కో ఫార్మా వ్యాపార విస్తరణ చేపట్టింది. ఇందులో భాగంగా దక్షిణా ఫ్రికాకు చెందిన ఫార్మా కంపెనీ యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ హోల్డింగ్స్ ఈక్విటీలో 36 శాతం మైనారిటీ వాటా కొనుగోలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందుకోసం యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ వాటాదారులకు ఒక్కో షేరుకు 4.27 డాలర్ల చొప్పున 22.6 కోట్ల డాలర్లు (సుమారు రూ. 2,100 కోట్లు) చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. వాటాదారులు ఇందుకు అంగీకరిస్తే యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో నాట్కో ఫార్మాకు 35.75 వాటా లభిస్తుంది. నాట్కో ఫార్మాకు ఇప్పటికే ఈ కంపెనీ ఈక్విటీలో 0.8 శాతం వాటా ఉంది.

అన్ని అనుమతులు లబిస్తే నాలుగు నెలల్లో ఈ లావాదేవీ పూర్తవుతుందని భావిస్తున్నారు. ఫార్మా మార్కెట్ పరంగా చూస్తే ఆఫ్రికా ఖండంలో దక్షిణాఫ్రికా అతి పెద్ద మార్కెట్. ఈ మార్కెట్‌లో యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ కంపెనీకి మంచి పట్టుంది. యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో 36 శాతం కొనుగోలు చేయడం ద్వారా దక్షిణాఫ్రికాతో పాటు మిగతా ఆఫ్రికా దేశాల్లోనూ పట్టు పెంచుకునే అవకాశం ఉంటుందని నాట్కో ఫార్మా సీఈఓ, వైస్ చైర్మన్ రాజీవ్ నన్నపనేని చెప్పారు. నాట్కో పార్మా వంటి దిగ్గజంతో జట్టు కట్టడం తమకూ మేలు చేస్తుందని భావిస్తున్నట్టు యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ సీఈఓ ఆండ్రూ హాల్ తెలిపారు. దీని వల్ల మరింత చౌకగా తమ ఔషధాలు అందించగలుగుతామన్నారు. పైగా నాట్కో కంపెనీ 36 శాతం వాటా కోసం ఆఫర్ చేస్తున్న ధర, మార్కెట్ ధర కంటే ఎక్కువగా ఉన్నందున మైనారిటీ వాటాదారులకూ మేలు జరుగుతుందన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు సన్నాహాలు ప్రారంభం

న్యూఢిల్లీ : జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించామని కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం ప్రకటించింది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టొరల్ కాలేజీని ఏర్పాటు చేసే ప్రక్రియను మొదలు పెట్టామని తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు నామినేటెడ్ సభ్యులు కూడా ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం జరిగే పోలింగ్‌లో ఓటు వేస్తారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక నిర్వహణ కోసం రిటర్నింగ్ అధికారిని, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను ఖరారు చేసే పని కూడా జరుగుతోంది. 'సన్నాహకాలు పూర్తి చేసిన తర్వాత ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ ప్రకటిస్తాం. ఈ పని త్వరలోనే జరుగుతుంది' అని ఈసీ తెలిపింది. ఆరోగ్య కారణాలు చూపుతూ జగదీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన విషయం




తెలిసిందే. ఆయన రాజీనామాను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లాంఛనంగా నోటిఫై చేసింది. ఉప రాష్ట్రపతి పదవిలో ఉన్న వారు మరణించినా, రాజీనామా చేసినా లేక వారిని తొలగించినా 'సాధ్యమైనంత త్వరగా' ఆ స్థానాన్ని భర్తీ చేయాల్సి ఉంటుందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 68లో క్లాజ్ 2 నిర్దేశిస్తోంది. ఎన్నికైన అభ్యర్థి ఐదు సంవత్సరాల పాటు ఉప రాష్ట్రపతి పదవిలో కొనసాగుతారు.

## ఆస్ట్రేలియాలో భారతీయ యువకుడిపై దౌర్జన్యం

కంగారూలు కంగాళీ చేష్టకు దిగారు. ఆస్ట్రేలియాలో భారతీయ యువకుడు , విద్యార్థి చరణ్‌ప్రీత్ సింగ్‌పై జాత్యాహంకార దాడి జరిగింది. ఈ ఘటనలో 23 సంవత్సరాల సింగ్‌కు తీవ్రగాయాలయ్యి, ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటన దక్షిణ ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌లో గతవారం కారు పార్కింగ్ జగడం దశలో జరిగింది. ఈ ఉదంతాన్ని ది ఆస్ట్రేలియా టుడే పత్రిక ఇప్పుడు వెలువరించింది. కింటోర్ అవెన్యూ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఈ భారతీయుడిపై దాడికి దిగారు. భారతీయుడివా? అంటూ పరమ బూతు పదజాలంతో తిట్టారు. శనివారం ఈ యువకుడు తన భార్యతో కలిసి కారులో నగరంలో లైట్ డిస్‌ప్లే చూసేందుకు వెళ్లినప్పుడు స్థానికులు దౌర్జన్యానికి దిగారు. కారు పార్కింగ్ వద్ద ఆగంతకులు ఆయనను బయటకు లాగి , తిట్లకు దిగారు. భారతీయులను కించపర్చే విధంగా మాట్లాడారు. తరువాత కర్రలతో కొట్టడంతో సింగ్ స్పృహ తప్పిపడ్డాడని పత్రిక తమ కథనంలో తెలిపింది. ఆ వ్యక్తి ఇప్పటికీ ఏమి అర్థం కాని స్థితిలో ఉన్నాడు. తన ఎడమ కంటి చుట్టూ గాయాలు అయ్యాయని, కణజాలం దెబ్బతిందని అతి కష్టం మీద ఆసుపత్రి బెడ్ మిది నుంచి చెప్పాడు. ఆయన దవడలు, ముఖం పూర్తిగా వాచి పొయ్యాయి. ఈ యువకుడి పరిస్థితి గురించి ఎస్‌బిఎస్ పంజాబీ కూడా వార్త వెలువరించింది. ఘటనకు సంబంధించి 20 సంవత్సరాల ఓ యువకుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు పెట్టారు. ఇతర దుండగుల కోసం గాలిస్తున్నామని , సమాచారం అందించాలని స్థానికులను కోరారు. దుండగులను ఎదుర్కొనేందుకు తాను , ప్రతిఘటించేందుకు యత్నించానని సింగ్ చెప్పారు. అయితే వారు ఎక్కువ మంది ఉండటంతో తాను ఏమి చేయలేకపోయినట్లు తెలిపారు. ఆయన ఒంటరిగా అక్కడికి వెళ్లాడా లేక వేరెవరైనా ఉన్నారా? అనే విషయంపై స్పష్టత రాలేదు. విదేశాలలో ఉన్న మా వంటి వారికి ఇటువంటి చేదు



అనుభవాలు ఎదురైనప్పుడు, భారత్‌ను బూతులు తిట్టినప్పుడు ఇంకా ఎందుకు ఇక్కడున్నామనిపిస్తుంది. వెళ్లిపోవాలనిపిస్తుంది. అయితే ఏమి చేయలేమని, గాయాలు మానుతాయి కానీ మచ్చలను మార్చలేమని నిర్వేదం వ్యక్తం చేశారు. ఇక్కడి కొందరి వైఖరిని వారి అహంకార ధోరణిని ఏమీ చేయలేమన్నారు. అయినా మనం శరీరంలో దేనిని అయినా మార్చుకోవచ్చు కానీ పుట్టకతో వచ్చిన రంగును మార్చివేసుకోలేం కదా. ఈ వర్ణంతో తిరగాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. మనుష్యుల రంగు బట్టి బతకాల్సి వస్తోందన్నాడు. గాయాలనుంచి కోలుకుంటున్నట్లు తెలిపారు. ఇక ఈ యువకుడిపై దాడి సంబంధిత వీడియోలను గ్లోబల్ మీడియా వెలువరించింది.

## కాసుల పంట కురిపిస్తున్న పీఎస్‌యూలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూలు) నుంచి కేంద్రం భారీగా డివిడెండ్లు దండుకుంటోంది. గత ఐదు సంవత్సరాల కాలంలో డివిడెండ్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పొందిన ఆదాయం రెట్టింపైంది. ఇందులో ఎక్కువ మొత్తం ఐదు చమురు, గ్యాస్, బొగ్గు కంపెనీల నుంచి వచ్చినదే. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్ మేనేజ్‌మెంట్ (డీఐపీఏఎం) నుంచి కంపెనీల వారీగా తీసుకున్న వివరాల ప్రకారం 2020–21, 2024–25 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మూడు లక్షల కోట్ల రూపాయల డివిడెండ్లలో రూ.1.27 లక్షల కోట్లు లేదా 42.3 శాతం ఈ ఐదు ఇంధన సంబంధమైన పీఎయస్‌యూల నుంచి వచ్చినవే. కేంద్ర ప్రభుత్వానికి అత్యధికంగా డివిడెండ్లు అందించిన పీయస్‌యూలలో కోల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), గెయిల్ ఇండియా ఉన్నాయి. 2024–25లో కేంద్రానికి కోల్ ఇండియా రూ.10,252 కోట్లు, ఓఎన్‌జీసీ రూ.10,002 కోట్లు, బీపీసీఎల్ రూ.3,562.47 కోట్లు డివిడెండ్లుగా చెల్లించాయి. ఇవి కాకుండా రిజర్వ్‌బ్యాంక్, జాతీయ బ్యాంకులు కూడా కేంద్రానికి డివిడెండ్లు అందించాయి. 2022–23 నుంచి ఐఓసీ, బీపీసీఎల్ కలిసి కేంద్రానికి అందించిన డివిడెండ్లు ఏకంగా 255 శాతం పెరిగాయి.

ఈ కాలంలో చమురు ధరలు 65 శాతం తగ్గినప్పటికీ పెట్రోల్ ధరలను మాత్రం కేవలం రెండు శాతం మాత్రమే తగ్గించాయి. అంటే అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ వినియోగదారులకు ఒరిగింది మాత్రమే శూన్యమేనని అర్థమవుతోంది. చమురు కంపెనీలు పొందుతున్న ఆదాయంలో ఎక్కువ భాగం కేంద్రానికి డివిడెండ్లు చెల్లించడానికే పోతోంది. 2024లో కేంద్ర ప్రభుత్వం డివిడెండ్ల చెల్లింపులకు సంబంధించిన విధానంలో మార్పులు చేసింది. దీని ప్రకారం కేంద్ర పీయస్‌యూలు పన్ను చెల్లింపుల తర్వాత వచ్చిన లాభాలలో (పీఏటీ) కనీసం 30 శాతం లేదా నికర విలువలో నాలుగు శాతం%ఏ%ఏది ఎక్కువైతే దానిని డివిడెండ్లుగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం సమకూరింది. పెట్టుబడుల ఉపసంహరణ, డివిడెండ్ల మధ్య సమతూకాన్ని పాటించడం కోసం ఈ మార్పు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కోవిడ్ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడుల ఉపసంహరణ విధానం ఇప్పటికీ అమలులోనే ఉన్నదని, అయితే ప్రారంభంలో ఆశించినట్లు అది పురోగతి సాధించడం లేదని అధికారులు చెప్పారు. అదే సమయంలో అనేక పీయస్‌యూలు లాభాలతో దూసుకుపోతున్నాయని, దీంతో వాటి నుంచి పొందే డివిడెండ్లను ప్రభుత్వం గరిష్ట స్థాయిలో పెంచిందని ఆయన వివరించారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న వర్ష బీభత్సం..



హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు 77 మంది మృతి చెందగా, 34 మంది గల్లంతయ్యారు. వర్షాల కారణంగా రెండు జాతీయ రహదారులతో పాటు మొత్తం 345 రోడ్లను మూసివేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి శిథిలాలు రోడ్లపై పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మండి జిల్లాలో 232 రోడ్లను, కుల్లు జిల్లాలో 71 రహదారులను మూసివేసినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఈఓసీ) అధికారులు వెల్లడించారు. దీనితో పాటు 169 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు దెబ్బతిన్నాయని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు శిమ్లాలోని కసుంప్టి ప్రాంతంలో ఒక ప్రాథమిక పాఠశాల గోడ కూలిపోవడంతో ఆ పాఠశాల ప్రమాదకరంగా మారింది. దీంతో అక్కడి 65 మంది విద్యార్థులను సమీపంలోని కమ్యూనిటీ సెంటర్‌కు తరలించారు. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ వర్షాల కారణంగా రాష్ట్రంలో 42 ఆకస్మిక వరదలు సంభవించాయి, అలాగే 26 చోట్ల కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. దీని ఫలితంగా దాదాపు రూ.1,362 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ 1 నుంచి ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 285.2 మిమీ కాగా, 14 శాతం అధికంగా 324.2 మిమీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## బెంగళూరు బస్టాండ్‌లో పేలుడు పదార్థాలు



బెంగళూరు లోని రద్దీగా ఉండే కలాసిపాళ్య బస్టాండ్ లో ప్లాస్టిక్ కవర్ లో దాచిన ఆరు జిలెటిన్ స్టిక్స్ ను బుధవారం నాటి ఉదయం స్థానిక పోలీసులు, యాంటీ – టెర్రరిస్ట్ స్క్వాడ్ స్వాధీనం చేసుకున్నాయి. ఎప్పుడూ ప్రయాణికులతో రద్దీగా ఉండే బస్టాండ్ సమీపంలో ప్లాస్టిక్ కవర్ లో దాచిన జిలెటిన్ స్టిక్స్ కనిపించడం తీవ్ర ఆందోళన కలిగించింది. కళాసి పాళ్య పోలీసు అధికారులు, యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ కలిసి ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కలాసిపాళ్య బిఎంటీసి బస్టాండ్ లో టాయిలెట్ పక్కన క్యారీబ్యాగ్ లో ఆరు జిలెటిన్ స్టిక్స్ కొన్ని డిటోనేటర్లు విడివిడిగా దొరికినట్లు పోలీసు డిప్యూటీ కమిషనర్ (వెస్ట్) ధ్రువీకరించారు.

ప్రత్యక్షసాక్షి, పబ్లిక్ టాయిలెట్ వద్ద పనిచేసే మాట్లాడుతూ, ఎవరో టాయిలెట్ కు వెళ్లే ముందు తన బ్యాగ్ ను ఇక్కడ వదిలి వేశారని తెలిపాడు. వాళ్లు తిరిగి వచ్చి తీసుకుంటారని తాము సాధారణంగా బ్యాగ్ ను తమవద్దే ఉంచుకుంటామని, ఎవరూ రాకపోవడంతో గార్డుకు ఆ విషయం తెలిపామని చెప్పాడు. ఆ వ్యక్తి ఎవరో తనకు తెలియదన్నాడు. ప్రాథమిక అంచనాల ప్రకారం పేలుడు పదార్థాలు డెడ్ డ్రాప్ అయి ఉండవచ్చు. ఇలాంటి జిలెటిన్ స్టిక్స్ ను సాధారణంగా క్వారీ బ్లాస్టింగ్ కు ఉపయోగిస్తారు. సాధారణంగా ఆంధ్రా సరిహద్దుల్లోని అనంతపురం సమీప క్వారీలలో, కోలార్ లోనూ, తమిళనాడు లోనూ వినియోగిస్తారని పోలీసు వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 1.15 గంటల ప్రాంతంలో ఇద్దరు భద్రతా సిబ్బంది బస్టాండ్ టాయిలెట్ వద్ద ఎవరో వదిలివేసిన బ్యాగ్ ను ఏటీఎస్ అధికారికి అప్పగించారు. అక్కడే డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ అధికారి ఇతరులు ఉన్నారు. బ్యాగ్ ను తెరిచి చూసి అవి పేలుడు పదార్థాలు అయి ఉండవచ్చునని అనుమానించి పోలీసు కంట్రోల రూమ్ కు తెలిపారు. యాంటీ బాంబ్ స్క్వాడ్ ఆ జిలెటిన్ స్టిక్స్ ను స్వాధీనం చేసుకుంది. పోలీసులు ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు.

## బీహార్ ఎస్ఐఆర్ తిప్పలు

### రసీదులు ఇవ్వకుండానే ప్రక్రియ


పాట్నా : బీహార్‌లో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పటికే అనేక విమర్శలకు దారి తీసింది. ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న సమయం, దాని తీరుపై పలు రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీనిపై ఇప్పటికే సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం విదితమే. అయితే ఈ ప్రక్రియ బీహార్ ప్రజలను కూడా ఆందోళనకు గురి చేసింది. మరీ ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలకు చెందివారైతే.. తాము రెండ్రోజుల పనిని కోల్పోయామనీ, ఫలితంగా ఆ రెండ్రోజులకు చెందిన వేతన చెల్లింపులను తాము కోల్పోవాల్సి వచ్చిందని వాపోయారు. కతిహార్‌కు



చెందిన దినసరి కూలీ ఫూల్ కుమారి దేవీ(50) ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తాను అనుభవించిన బాధను వెళ్లగక్కింది. "బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) నా ఆధార్ కార్డు, ఓటరు ఐడీ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో అడిగారు. నా దగ్గర ఫోటో లేకపోవటంతో నేను నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫోటో స్టూడియోకు వెళ్లాల్సి వచ్చింది. ఆ సమయంలో నా దగ్గర డబ్బులేకపోవటంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తెచ్చుకున్న బియ్యాన్ని అమ్మాల్సి వచ్చింది. దీంతో నేను తిండికి దూరమయ్యాను" అని ఫూల్ కుమారి దేవీ వాపోయారు. ఈనెల 21న పాట్నాలోని భారత్ జోడో అభియాన్, జన్ జాగరణ్ శక్తి సంఘటన్, నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్, స్వరాజ్ అభియాన్, కోసి నవనిర్మాణ్ మంచ్ వంటి అనేక సంస్థలు నిర్వహించిన ప్రజా విచారణ (పబ్లిక్ హియరింగ్) ఆమె ఈ విషయాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో.. ఎస్ఐఆర్ ద్వారా ఫూల్ కుమారి తాను అనుభవించిన బాధను వెళ్లగక్కారు. "నేను ఫోటోలు తీసుకురావటం కోసం ఒక రోజు, నా భర్త, నా ఫారమ్‌లను నింపాల్సి రావటంతో ఇంకో రోజును.. నేను ఇలా రెండ్రోజుల పనిని, దాని ద్వారా వచ్చే రూ.1000 కూలిని కోల్పోయాను. ఇది మాకు చాలా ఇబ్బందికరంగా మారింది" అని ఆమె వాపోయారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఎన్నికల సంఘం ఆమోదించే 11 పత్రాలలోని లేని ఆధార్, ఓటర్ ఐడీ వివరాలను ఈ ప్రక్రియలో తాను సమర్పించానని ఫూల్ కుమారి వెల్లడించటమే.

## లేని దేశానికి ఎంబసీ!

ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో ఊరూ పేరూ లేని దేశానికి చెందిన నకిలీ రాయబార కార్యాలయం ఉంది అంటే.. నమ్ముతారా. . నిజం. భారీ హంగులు,..విలాసవంతమైన రెండు అంతస్థుల భవనం, భవనం ముందు.దౌత్య నంబర్ ప్లేట్లతో ఉన్న ఖరీదైన కార్లు, దౌత్య పాస్ పోర్ట్ లు, విదేశీ కరెన్సీ, బడా నాయకులతో మార్ఫింగ్ చేసిన ఫోటోలు.. అన్నీ నకిలీవే. ఈ నకిలీ రాయబార కార్యాలయం గుట్టును ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్ టిఎఫ్) అధికారులు రట్టుచేశారు. హర్ష వర్ధన్ జైన్ అనే వ్యక్తి ఏడేళ్లుగా ఈ రాయబార కార్యాలయాన్ని నడుపుతున్నాడు. అమెరికా నేవీ అధికారి స్థాపించిన చిన్నదేశం వెస్టార్టికా అన్న పేరుతో ప్రపంచంలో ఏ దేశం గుర్తించని దేశానికి చెందిన ఎంబెస్సీ అది. ఎలాంటి సార్వభౌమత్వం లేని ఆ దేశంలో పని ఇప్పిస్తానని ప్రజలను ఆకర్షిస్తూ, ఉద్యోగ రాకెట్ ను నడుపుతున్న హర్షవర్ధన్ జైన్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడు మనీలాండరింగ్ నెట్ వర్క్ కు పాల్పడుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. హర్షవర్ధన్ జైన్ తనను తాను వెస్టార్కిటికా బారన్ గా పరిచయం



చేసుకుంటూ, దౌత్య నెంబర్ గల ఖరీదైన కార్లలో తిరుగుతూ గొప్పగా చలామణి అయిపోయాడు. ఉన్నత వర్గాలను ఆకట్టుకునేందుకు రాష్ట్రపతి, ప్రధాని, ఇతర ప్రముఖులతో తాను కలిసి తీసుకున్నట్లు ఫోజ్ కొడుతూ, మార్ఫింగ్ చేసిన ఫోటోలను కార్యాలయంలో ప్రదర్శించేవాడనే ఆరోపణలు ఉన్నాయి.

నిజానికి అతడి పై గతంలో యూపీ పోలీసులవద్ద ఓ కేసు కూడా నమోదయింది. 2011లో చట్టవిరుద్ధంగా శాటిలైట్ ఫోన్ కలిగి ఉన్న కేసులో నిందితుడు. జూలై 22న నోయిడాలో ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ యూనిట్ ఘజియాబాద్ లోని నకిలీ రాయబార కార్యాలయం నడుపుతున్న హర్షవర్ధన్ జైన్ ను అరెస్ట్ చేసింది. పోలీసులు ప్రశ్నించినా.. అతడు తాను వెస్టార్కిటికా , ఇతర మైక్రోనేషన్ల నెట్ వర్క్ రాయబారిగానే గంభీరంగా ఫోజు కొట్టాడు. ఎస్ టిఎఫ్ అధికారులు గట్టిగా నిలదీసినప్పుడు గుట్టు రట్టయింది.

## చైనాకు భారత్ టూరిస్టు వీసాలు

ఈ వారం నుంచి చైనా జాతీయులకు భారతదేశ పర్యాటక వీసాల జారీ ప్రక్రియ ఆరంభవుతుంది. ఐదేళ్ల తరువాత ఈ టూరిస్టు వీసాల పునరుద్ధరణ నిర్ణయానికి ఆమోదం తెలిపారు. దీని మేరకు ప్రభుత్వం బుధవారం ప్రకటన వెలువరించింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల సజావు ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల ఘర్షణ తరువాతి క్రమంలో భారత్ చైనా మధ్య సంబంధాలు బెడిసికొట్టాయి. కోవిడ్ మహమ్మారితో 2020లో భారతదేశం చైనా నుంచి పర్యాటకుల రాకపై నిషేధం విధించింది. తరువాత ఈస్టర్న్ లద్దఖ్ ఘర్షణతో ఈ ఆంక్షలు కొనసాగాయి. ఇప్పుడు ఈ నిషేధం తొలిగిపోయిందని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. గురువారం నుంచి చైనా జాతీయులు భారతీయ టూరిస్ట్ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని బీజింగ్‌లోని భారతీయ రాయబార కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. ఈ పరిణామంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ హర్షం వ్యక్తం చేసింది. ఇరుదేశాల మధ్య ప్రజల రాకపోకలకు ఇది దారితీస్తుందని ప్రకటనలో తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## అంజీర్‌తో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..!



ఆరోగ్యంగా ఉంటుంది. అంజీర్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ వ్యాధిగ్రస్థుకు మంచిది. ఇందులో కాల్షియం, మెగ్నీషియం ఉంటుంది ఎముకలకు బలం. నానబెట్టిన అంజీర్‌ను చిన్నారులకు పెట్టడం వల్ల పిల్లలకి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. గర్భిణీలు కూడా వీటిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం నుంచి బయట పడతారని నిపుణులు చెబుతున్నారు. అంజీర్ లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఐరన్ వంటివి ఇందులో పుష్కలంగా ఉంటాయి.ఇవి కండరాలను బలంగా మార్చుతాయి. అంజీర్ తీసుకోవడం వల్ల ఫైబర్ బాగా ఎక్కువగా ఉంటుంది. పేగులకి మంచిది. జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా, హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది. అంజీర్ పండులో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తద్వారా దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు కూడా ఇది ఎఫెక్టీవ్ రెమిడీ. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు నానబెట్టిన అంజీర్ తినండి. ఇది బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువ. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం వంటి పోషకాలు రక్తపోటును నియంత్రిస్తుంది. తద్వారా మీ గుండె కూడా బలంగా ఉండడానికి అంజీర్‌ను తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. షుగర్ ఉన్న వాళ్లు అంజీర్ తీసుకోవడం మంచిది. పొటాషియం ఇందులో ఎక్కువ మోతాదులో ఉంటుంది. హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది.

## సర్వరోగ నివారిణి.. ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..



ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి.. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. తిప్పతీగ.. ఆకులు, కాండం, వేర్లు.. అన్ని విలువైనవే.. వీటిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. దీనిని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. తిప్పతీగతో జ్యూస్, పౌడర్, కాప్సూల్స్ ను తయారు చేస్తారు. తిప్పతీగను ఎలా తీసుకున్నా శరీరానికి మంచిదే.. అందుకే.. తిప్పతీగను తిరుగులేని శక్తివంతమైన ఔషధ మొక్కగా అభివర్ణిస్తారు. తిప్పతీగ రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఇది శరీరానికి శక్తిని అందించి.. మూలకాలను మెరుగుపరచడానికి, పోషించడానికి సహాయపడుతుంది. అలాగే.. తిప్పతీగలోని ఔషధ గుణాలు.. మధుమేహం, చర్మవ్యాధులు, కీళ్ల వ్యాధులు, నులిపురుగులు, జ్వరం మొదలైన వాటి నుంచి ఉపశమనం కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు నయమవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. తిప్పతీగను తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకోండి.తిప్ప తీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నాయి.. ఇవి తరచుగా వచ్చే దగ్గు, జలుబు, టాన్సిలిటిస్ వంటి సాధారణ శ్వాసకోశ సమస్యలతో పోరాడతాయి.. తిప్పతీగ తీసుకోవడం ద్వారా ఉబ్బసం రోగులకు కూడా ఉపశమనం లభిస్తుంది.. ఛాతీ బిగుతుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, దగ్గు, గురక వంటి లక్షణాలను తిప్పతీగ తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.తిప్పతీగ ఆకులతోపాటు బెల్లం కలిపి తీసుకుంటే.. మలబద్ధకం సమస్య దూరమవుతుంది.. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.డయాబెటిస్ కూడా తిప్పతీగ మంచిగా పనిచేస్తుంది. దీని జ్యూస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రిస్తుంది.తిప్పతీగ శరీరంలో రోగ నిరోధకశక్తిని మెరుగుపర్చి అనేక వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే.. తిప్పతీగ కషాయాన్ని ఉదయాన్నే తాగితే చాలా మంచిది.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## పానీ పూరి ఎలా తీసుకుంటే మంచిది?



ఇక బరువు తగ్గాలనుకునే వారు అలాగే డైటింగ్ పద్ధతులు పాటించే వారు తినడం మానేసే ఇష్టమైన ఆహారాల్లో ఖచ్చితంగా పానీపూరీ కూడా ఒకటి. త్వరగా బరువు తగ్గాలనే ఉద్దేశ్యంతో చాలా మంది కూడా దీనిని తినడం మానేస్తూ ఉంటారు. మనం ఎంతో ఇష్టమైన ఆహారంగా తీసుకునే చిరుతిళ్లల్లో ఇది కూడా ఒకటి. పానీపూరీ మనకు సాయంత్రం పూట రోడ్ల పక్కన ఎక్కువగా లభిస్తూ ఉంటుంది. ఇది ఎంతో రుచిగా ఉంటుంది. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ దీనిని చాలా ఇష్టంగా తింటారు.ఇక రుచిగా ఉన్నప్పటికి అలాగే దీన్ని తినాలని కోరిక ఉన్నప్పటికి డైటింగ్ చేసే వారు చాలా మంది పానీపూరీని తినడం మానేస్తూ ఉంటారు. అయితే బరువు తగ్గాలనుకునే వారు, డైటింగ్ చేసే వారు పానీపూరీని పూర్తిగా తినడం మానేసే పని లేదని కేవలం కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పానీపూరీని తినవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఒక పానీపూరీ మొత్తం 36 క్యాలరీలను కలిగి ఉంటుంది. ఒక ప్లేట్ పానీపూరీ మొత్తం 216 క్యాలరీలను కలిగి ఉంటుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు తీసుకోవాల్సిన క్యాలరీలకు అనుగుణంగా పానీపూరీని తీసుకోవాలి. ఇంకా పానీపూరీని భోజనం చేసిన తరువాత అస్సలు తీసుకోకూడదు.కేవలం సాయంత్రం పూట స్నాక్స్ గా మాత్రమే తీసుకోవాలి.వీలైనంత వరకు సాయంత్రం 6 గంటల లోపే పానీపూరి తినాలి. ఇంకా అలాగే వీలైనంత వరకు గోధుమపిండి, రవ్వతో చేసిన పానీపూరీలను మాత్రమే తీసుకోవాలి.ఇక మైదాపిండితో చేసిన పూరీలను మాత్రం అస్సలు తీసుకోకూడదు.ఇంకా అదే విధంగా పానీపూరీలోకి వాడే కూరను తయారు చేయడానికి బంగాళాదుంపలు అలాగే శనగలను వాడుతూ ఉంటారు. ఎందుకంటే బంగాళాదుంపల్లో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి.

కాబట్టి బంగాళాదుంపను వాడకపోవడమే మంచిది. అలాగే పానీపూరీలో నీటిని తయారు చేయడానికి పుదీనా, జీలకర్ర, ఇంగువ, ఎండిన అల్లం పొడి ఇంకా సోంపు గింజలు వంటి వాటిని ఉపయోగించాలి. ఎందుకంటే ఇవి రుచిని ఇవ్వడంతో పాటు ఆరోగ్యానికి కూడా చాలా రకాలుగా మేలు చేస్తాయి.

## జీర్ణసమస్యలు తరచూ వేదిస్తున్నాయా..?

సాధారణంగా చాలామందిని జీర్ణ సమస్యలు తరచూ వేధిస్తూ ఉంటాయి. ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ కారణంగా ఈ రోజుల్లో చిన్న పెద్ద అని తేడా లేకుండా చాలామంది జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు.జీర్ణ సమస్యలకు గల ముఖ్య కారణాలు తక్కువ నిద్ర, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం, ఎక్కువగా షుగర్ ఫుడ్స్ తీసుకోవడం, యాంటీ బయాటిక్స్ అధికంగా ఉపయోగించడం అలాంటి వాటి వల్ల ఈ జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. మరి తరచూ జీర్ణ సమస్యలు తలెత్తుతుంటే ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. జీర్ణ సమస్యల సాధారణ లక్షణాలు కడుపు ఉబ్బరం, మలబద్ధకం, విరోచనాలు, కడుపు నొప్పి. గ్యాస్ట్రో ఇంటెస్టినల్ లక్షణాలు జీర్ణ సమస్యలకి సూచన. అయితే, గట్ హెల్త్ బాగుందో లేదో తెలుసుకోవడానికి కూడా కొన్ని మార్గాలు ఉన్నాయి. కొన్ని లక్షణాల ద్వారా సమస్యని గుర్తించవచ్చు. మీ గట్ హెల్త్ బాగుండకపోతే మీకు ఎక్కువగా స్వీట్స్ తినాలనిపిస్తుంది. ఇవి స్వీట్స్, బ్రెడ్, పండ్లు, డెయిరీ ప్రోడక్ట్స్ వల్ల ఉంటాయి. ఎక్కువగా షుగర్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల గట్‌లో చెడు బ్యాక్టీరియా పెరుగుతుంది. దీని వల్ల సమస్య పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అలాగే మన గట్, బ్రెయిన్ మధ్య ఒక లింక్ ఉంటుంది. నిజానికీ, గట్ తరచుగా రెండో మెదడు అంటారు. గట్ సూక్ష్మ జీవులు నాడీ వ్యవస్థ, ఎండోక్రైన్ వ్యవస్థ, ఇమ్యూనిటీతో కమ్యూనికేట్ చేస్తాయి. దీంతో మీ మానసిక స్థితి, మీరు ఎలా ప్రవర్తిస్తారో అనేదాన్ని ప్రభావితం చేస్తాయి.ఈ రకమైన ఆహార విధానం గట్ మైక్రోబియల్ వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుంది.గట్ ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎందుకంటే కడుపులో ఆహారం జీర్ణం చేయడంలో ఇబ్బందిగా ఉంటే వస్తుంది. మీ గట్ మైక్రోబయోమ్‌లో మార్పుల వల్ల ఫుడ్ తినాలనిపించదు. అంతేకాకుండా.. అతిసారం, పొత్తికడుపు తిమ్మిరి, ఉబ్బిరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. ఇది కొన్ని ఫుడ్స్ తినడం వల్ల వస్తాయి.

## పరగడుపున వేప ఆకులు నమిలితే...



ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది నోటిని శుభ్రపరచడంలో దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్తశుద్ధి, చర్మఆరోగ్యానికి కూడా చాలా సహాయపడుతుంది. వేప ఆకులు చేదుగా ఉంటాయన్న విషయం అందరికి తెలిసిందే. కానీ వీటి ఆకుల ప్రయోజనం అంతా ఇంతా కాదు. కానీ వేప ఆకులు రక్తాన్ని శుభ్రపరచడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఒక వరం అని నిపుణులు పదేపదే చెబుతున్న మాట. వేప ఆకులు రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, చర్మంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. అందువల్ల ఖాళీ కడుపుతో వేప ఆకులు తినడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ఆయుర్వేదం ప్రస్తావించింది. ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది నోటిని శుభ్రపరచడంలో దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్త శుద్ధి, చర్మ ఆరోగ్యానికి కూడా చాలా సహాయపడుతుంది. కడుపు, కాలేయం, జీర్ణక్రియ, చర్మంపై దీని ప్రభావం ఎంతగానో ఉంటుందని చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం.. వేపలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ-వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. మీరు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో 3-4 లేత వేప ఆకులను నమిలి తింటే, అది కడుపులోని అన్ని రకాల హానికరమైన కీటకాలను చంపుతుంది. అంతేకాకుండా మీకు గ్యాస్, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలు ఉంటే మీరు వేప ఆకులను తినవచ్చు. దీనిని తినడం వల్ల అనేక రకాల కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. వేప ఆకులలో కనిపించే రసం రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం వారికి ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులలో ఫ్లేవనాయిడ్లు, గ్లైకోసైడ్లు, టెర్పెనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి అంశాలు ఉంటాయి. అవి శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది కణజాలం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. వేప ఆకులు శరీర కణాలను ఇన్సులిన్‌కు సున్నితంగా చేస్తాయి.

దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయి సమతుల్యంగా ఉంటుంది. అంటే డయాబెటిస్ రోగులు ప్రతిరోజూ ఈ ఆకులను నమిలితే వారి రక్తంలో చక్కెర ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటుంది. వేప ఆకులు చర్మం, రక్తం నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. ఇది శరీరంలో ఉన్న అన్ని విషాలను తొలగిస్తుంది. దీని కారణంగా చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. మొటిమలు ఉన్నవారు వేప ఆకులను వారి దినచర్యలో చేర్చుకోవచ్చు. వేప తినడం జీవక్రియను మెరుగుపరుస్తుంది. దీని కారణంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. వేప కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల దంతాల కుహరాల నుండి ఉపశమనం లభిస్తుంది. అవి నోటి పరిశుభ్రతకు కూడా సహాయపడతాయి. వేప ఆకులను నమలడం వల్ల దుర్వాసన తొలగిపోతుంది. చిగుళ్ల వాపు తగ్గుతుంది. దంతాలు బలపడతాయి.

## ఈ ఆహారాలతో ఆరోగ్యం భద్రం..

ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో తాగునీరు కలుషితం కావడం సర్వసాధారణం. ఈ కాలంలో పొరపాటున వ్యాధి సోకిన నీటిని తీసుకున్న మూత్రపిండాలు, కాలేయంపై ప్రభావం చూపుతుంది. వర్షాకాలంలో కామెర్లు వచ్చి అవకాశం అధికంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఏ బాక్టీరియా, వైరస్ త్వరగా ప్రభావితం కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వీటిని ఆరోగ్యంగా ఉంచాలంటే ఎలాంటి మందులు తీసుకోవలసిన పని లేదు మంచి ఆహారం తీసుకుంటే చాలు. కిడ్నీని ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవడం ఎంతో ముఖ్యం. భారతీయ వంటల్లో ఉపయోగించే కొన్ని ఆయుర్వేద మూలికలను ఉపయోగిస్తే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. వర్షాకాలంలో వీటిని క్రమం తప్పకుండా ఉపయోగిస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మూత్రపిండాల కోసం పసుపు: మీ రోజువారీ ఆహారంలో పసుపు పొడితో చేసిన చట్నీని తీసుకోండి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఎంజైమ్‌లు, కర్కుమిన్ అనే సమ్మేళనం కారణంగా శరీరంలో వాపు, నొప్పిని కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌లను నశింపజేస్తుంది. అయితే, ఎవరికైనా కామెర్లు వస్తే చికిత్స సమయంలో పసుపును తీసుకోవలసిన అవసరం లేదు. దీనికి వైద్యపరమైన కారణాలు కూడా ఉన్నాయి. కానీ ఆరోగ్యంగా ఉండాలంటే మాత్రం ప్రతిరోజూ ఆహారంలో పసుపును తీసుకోవాలి. ఇది కామెర్లు వచ్చే ప్రమాదం నుంచి కాపాడుతుంది. వర్షకాలంలో భోజనం తర్వాత, మంచినీటిలో పసుపు కలిపి తీసుకోండి. ఇలా రోజుకు ఒకసారి మాత్రమే చేయండి. అల్లం తీసుకోవడం వల్ల కిడ్నీ ఆరోగ్యంగా ఉంటుంది: కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచాలంటే అల్లం కచ్చితం తీసుకోవాల్సిన ఆహారం. బ్లాక్ టీలో కొద్దిగా అల్లం కలిపి రోజూ తాగవచ్చు. చట్నీ, పప్పు, కూరగాయలు మీరు చేసుకొనే ప్రతి ఆహారంలో అల్లం ఉపయోగించండి. దీనిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కిడ్నీ ఆరోగ్యంగా ఉండాలంటే వెల్లుల్లిని తినండి: వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం శరీరంలో మంట, నొప్పి, ఇన్ఫెక్షన్‌కు కారణమయ్యే సూక్ష్మ జీవులను నిరోధిస్తుంది. అందువల్ల పప్పు, కూరగాయలు, చట్నీలో వెల్లుల్లిని కచ్చితంగా ఉపయోగించండి. మీరు తెలియక వ్యాధి సోకిన ఆహారం లేదా నీరు తీసుకుంటే మీ శరీరం నుండి విషాన్ని ఫిల్టర్ చేయడంలో వెల్లుల్లి సహాయపడుతుంది.

## పరగడుపున ఈ నీరు తాగితే ఏ జబ్బు రాదు?



పసుపు ఆరోగ్యానికి ఎంత మంచిదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మన పురాతన కాలం నుండి దీనిని ప్రయోజనకరమైనదిగా చాలా రకాల చికిత్సల్లో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా చర్మ సంరక్షణలో ఈ పసుపు ఎంతగానో ఉపయోగించబడుతుంది. పసుపు నీరు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉన్నందు వలన అన్ని చర్మ సమస్యల చికిత్స , నివారణలో చాలా బాగా సహాయపడుతుంది. పొద్దున్నే పసుపును నీటిలో కలుపుకుని తీసుకుంటే చాలా రకాల వ్యాధుల చికిత్సకు సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.పరగడుపున పసుపు నీరు త్రాగడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ అద్భుతమైన పానీయాన్ని తయారు చేసుకోవటానికి కొద్ది మొత్తంలో తాజా పసుపు ఇంకా కొంత నీరు మాత్రమే అవసరం. అయితే దీనిని తయారు చేయడానికి సాధారణంగా రెండు రకాల పసుపును మనం ఉపయోగించవచ్చు. అందులో మొదటిది కస్తూరి పసుపు.ఇది మంచి సువాసనగల మసాలా. ఇక రెండవది కుర్కుమా. మీకు నిరంతరం జలుబు ఇంకా దగ్గు ఉన్నట్లయితే ఖాళీ కడుపుతో ఒక కప్పు వేడినీటిలో పసుపు కలుపుకుని త్రాగటం ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే ఇది సైనస్‌ల వల్ల వచ్చే తలనొప్పిని ఈజీగా తగ్గిస్తుంది.అలాగే మన మైండ్‌ని తాజాగా, సంతోషంగా ఉంచుతుంది.ఇంకా మీకు నాడీ వ్యవస్థ సమస్యలు ఉంటే పసుపు నీరు ఉదయం పూట తీసుకోవటం వల్ల చాలా ఉపయోగకరంగా ఉంటుంది.అలాగే మీరు అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం లేదా మధుమేహం వంటి ఏదైనా రకమైన జీవక్రియ రుగ్మతతో కనుక ఎక్కువగా బాధపడుతుంటే తరచుగా పసుపు నీటిని తాగటం వల్ల ఖచ్చితంగా చాలా మంచి ప్రయోజనం ఉంటుంది.అలాగే మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే కొవ్వును వేగంగా కరిగించడంలో శరీరానికి సహాయపడటానికి ఉదయం పూట దినచర్యలో ఖాళీ కడుపుతో ఒక గ్లాసు పసుపు నీటిని తాగండి.ఇది రోగనిరోధక శక్తిని ఈజీగా పెంచుతుంది. అనారోగ్యం తర్వాత రోగనిరోధక శక్తిని పెంచడానికి, కొన్ని రోజులపాటు ఖాళీ కడుపుతో పసుపు నీటిని తాగడం చాలా మంచిది.పొద్దున పూట పసుపు నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఏర్పడే మంటను చాలా ఈజీగా మనం తగ్గించుకోవచ్చు.

## పుట్టగొడుగులు తింటున్నారా?


పుట్టగొడుగుల గురించి అందరికీ తెలిసిందే. వీటిని చాలమంది చాలా ఇష్టంగా తింటూ ఉంటారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎక్కువగా లభించే ఈ పుట్ట గొడుగులలో చాలా రకాలు ఉన్నాయి.వాటిలో అన్ని రకాలు కూడా తినడానికి పనికి రావు. అందులో కేవలం " ఆగరికస్ బీస్పోరాస్ అనే జాతికి చెందిన పుట్టగొడుగును మాత్రమే తినడానికి ఉపయోగిస్తారు. ఇక దీనినే సాధారణ పుట్టగొడుగు అని అంటారు. అయితే పుట్టగొడుగులలో ఎలాంటి పత్రహరితం అనేది ఉండదు కాబట్టి వీటికి రంగు ఉండదు.ఇవి ఎక్కువగా తెలుపు రంగులోనే ఉంటాయి.అయితే పుట్టగొడుగులతో రకరాల వంటలు తయారు చేసుకొని తింటూ ఉంటాము. కర్రీ, సూప్, సలాడ్.. ఇలా రకరకాలుగా వంటకాలు తయారు చేసుకోని తింటూ ఉంటాము.ఈ పుట్టగొడుగులని తినడం వల్ల చాలా ప్రయోజనలు ఉన్నాయి. వీటిలో ప్రోటీన్ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. ఇంకా అలాగే ఇందులో శరీరానికి అవసరమైన పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, సోడియం కాల్షియం వంటి సూక్ష్మ పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇంకా విటమిన్ ఇ, విటమిన్ డి, విటమిన్ సి, వంటి వాటితో పాటు విటమిన్ బి కాంప్లెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ పుట్టగొడుగులను మంచి పౌష్టికాహారంగా చెబుతుంటారు న్యూట్రీషియన్స్. పుట్టగొడుగుల్లో కొలెస్ట్రాల్ ను తగ్గించే బీటా గ్లోకాన్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు పుట్టగొడుగులను ఆహార డైట్ లో చేర్చుకోవడం చాలా మంచిది.షుగర్ వ్యాధితో బాధపడే వారికి కూడా పొట్టగొడుగులు మంచి ఔషధంలాగా పని చేస్తాయి.ఎన్నో రకాల క్యాన్సర్ కరకాలను కూడా పుట్టగొడుగులు నివారిస్తాయని పలు అధ్యయనలు చెబుతున్నాయి.అయితే ఈ పుట్టగొడుగులను ఎక్కువగా తినడం వల్ల అంతకు మించి నష్టాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ పుట్టగొడుగులు శిలీంద్రాల జాతికి చెందినవి కాబట్టి వీటిని ఎక్కువగా తింటే ఇమ్యూనిటీ డిజాస్టర్స్ ఏర్పడే ప్రమాదం ఉందట.



# సినిమా




## వారంలో పూర్తి.. ఉస్తాద్ భగత్ సింగ్‌పై పవన్ కల్యాణ్ కామెంట్స్ వైరల్



పవన్ కల్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్ అంటే బాక్సాఫీస్ వద్ద అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో తెలిసిందే. గబ్బర్ సింగ్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ కాంబోలో వస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. కాగా హరిహరవీరమల్లు జులై 24న విడుదల కానున్న నేపథ్యంలో ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు పవన్ కల్యాణ్. తాను నటిస్తోన్న మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ గురించి పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ మీడియాతో చిట్‌చాట్‌లో ఆసక్తికర విషయం చెప్పి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ఫ్యాన్స్, ఫాలోవర్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ గురించి లీక్ ఇచ్చేసి క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ కొనసాగుతుందని.. తన పార్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ ఐదారు రోజుల్లో పూర్తవుతుందని చెప్పాడు పవన్ కల్యాణ్. అంటే పవన్ కల్యాణ్ మరోవైపు ఉస్తాద్ భగత్‌సింగ్‌ను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడని అర్థమవుతుంది. తాజా కామెంట్స్‌తో పవన్ కల్యాణ్ తన సినిమాల కమిట్‌మెంట్స్‌ను పూర్తి చేసి.. రాజకీయాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టబోతున్నాడంటూ ఇండస్ట్రీలో తెగ చర్చించుకుంటున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా శ్లోక పాత్రలో కనిపించనుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తోన్నఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇంకేంటి మరి రానున్న రోజుల్లో ఉస్తాద్ భగత్ సింగ్‌కు సంబంధించి బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయన్నమాట.

## సినీ నటుడు రానాకు ఈడీ మళ్లీ సమన్లు




ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో రానాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న విచారణకు హాజరు కావాలని మసన్లలో పేర్కొంది. వాస్తవానికి నేడు(జులై 23) రానా ఈడీ విచారణకు హాజరు కావాల్సింది. కానీ ఆయన గడువు పొడిగించాలని ఈడీకి విజ్ఞప్తి చేశాడు. దీంతో తాజాగా మరో తేదిని ఖరారు చేస్తూ సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న కచ్చితంగా హాజరు కావాలంటూ సమన్లలో పేర్కొంది. సైబరాబాద్, సూర్యాపేట, పంజగుట్ట, మియాపూర్, విశాఖపట్నంలో లోన్ యాప్‌లపై నమోదైన వేర్వేరు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) రిజిస్టర్ చేసిన విషయం తెలిసిందే. లోన్ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మొత్తం 29 మందిని ఈసీఐఆర్‌లో చేర్చింది.



## 'ఆ జాబ్ వెట్టి చాకిరితో సమానం.. అప్పటికే భాయ్‌ఫ్రెండ్‌తో డేటింగ్'

యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి తెలుగు స్టార్‌గా ఎదిగిన నటి అనసూయ. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప చిత్రంలో దాక్షాయణి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియా ఫుల్ యాక్టివ్‌గా ఉంటోన్న అనసూయ.. తాజాగా తన ఫ్యాన్స్‌తో మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా తన కెరీర్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఓ వీఎఫ్‌ఎక్స్ కంపెనీలో పనిచేశానని అనసూయ తెలిపింది. అక్కడంతా వెట్టిచాకిరి చేయాల్సిందేనని.. ఎనిమిది గంటల పాటు వర్క్ చేయాలనే రూమ్ ఏమి ఉండదని చెప్పింది. ఒక ప్రాజెక్ట్ తీసుకుంటే ఇచ్చిన టైమ్‌లోనే ఫినిష్ చేయాలని అనసూయ వివరించింది. టైమ్‌లోనే తనను సుకుమార్, మెహర్ రమేశ్, త్రివిక్రమ్ లాంటి వాళ్లు తనను చూశారని వెల్లడించింది. ఎన్టీఆర్ నటించిన కంత్రి సినిమాకు మా టీమ్ వర్క్ చేసిందని.. అప్పుడు నేను కౌన్సిలర్‌గా, హెచ్‌ఆర్ ఉన్నానని అనసూయ వివరించింది. హాలీవుడ్‌తో పాటు తెలుగులో పలు సినిమాలకు వీఎఫ్‌ఎక్స్ చేశామని తెలిపింది. వీఎఫ్‌ఎక్స్‌లో కంపెనీలో పని చేసే సమయంలో తాను డేటింగ్‌లో ఉన్నానని అనసూయ రివీల్ చేసింది. నా లైఫ్‌లో ఒక్కరే బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడని.. అతన్నే పెళ్లి చేసుకున్నాని వెల్లడించింది. అంతేకాకుండా తనకు పవిత్ర ?అనే పేరు మా అమ్మ పెట్టాలని అనుకుందని తెలిపింది. కానీ నాన్న వాళ్ల అమ్మగారి పేరు పెడదామని అనసూయ పెట్టేశారు. మా ముగ్గురికి అనసూయ, అంబిక, సాయి వైష్ణవి అని పెట్టారని గుర్తు చేసుకుంది.

ib




## రొమాంటిక్‌గా తేజ సజ్జా, రితికా నాయక్.. మిరాయి ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

## మాస్ సినిమాతో సూర్య..



'కంగువ'తో ఓ రేంజులో దెబ్బతిన్న సూర్య.. 'రెట్రో'తో కొంతమేర పర్వాలేదనిపించుకున్నాడు. ఎందుకంటే తమిళంలో మోస్తరుగా ఆడిన ఈ చిత్రం.. తెలుగులో మాత్రం ఘోరమైన ఫ్లాప్ అయింది. ఈ క్రమంలోనే ఇప్పుడు 'కరుప్పు' మూవీతో వస్తున్నాడు. బుధవారం సూర్య పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ చేశారు. 'కరుప్పు' అంటే తమిళంలో నలుపు అని అర్థం. మరి దర్శకనిర్మాతలు ఏం ఆలోచించారో ఏమోగానీ అదే టైటిల్‌ని యధాతథంగా ఉంచేశారు. టీజర్ చూస్తుంటే కూడా తమిళ ఫ్లేవర్ ఎక్కువగానే కనిపిస్తుంది. కాకపోతే మాస్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా చేస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకుడు.

# నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?




**ఢిల్లీ:** బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్షాల విమర్శలపై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థించుకుంది. ఈమేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. “మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది. దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం తో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశాం. విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం? చనిపోయిన ఓటర్ల పేరుతో నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం? శాశ్వతంగా వలస వచ్చిన వారు, రెండు ప్రాంతాల్లో ఓటు రిజిస్టర్ చేసుకున్న వారు, విదేశీయులతో ఎలా ఓటు వేయిస్తాం? పారదర్శక పనితీరు కోసం ప్రక్షాళన చేయకూడదా? రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా దేశ పౌరులంతా ఈ ప్రశ్నలపై పునరాలోచన చేయాలి” అని సీఈసీ తన ప్రకటనలో సూచించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణలో కీలక విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండు చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఇప్పటివరకు 7.68 కోట్ల మంది వివరాలను సేకరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఆగస్టు 1 నుంచి ముసాయిదా ఎన్నికల జాబితా ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను రాష్ట్రంలోని 12 ప్రధాన పార్టీలతో పంచుకున్నామని, తద్వారా పేర్లను ఎందుకు తొలగించామో అందరికీ తెలుస్తుందని పేర్కొంది. సెప్టెంబర్ 1 వరకు సామాన్యులు సహా ఎవరైనా అభ్యంతరాలు తెలపవచ్చని సూచించింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# నాలుగోరోజూ సాగని చర్చ..



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నాలురోజు కూడా ఎలాంటి చర్చా లేకుండానే ముగిశాయి. ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గురువారం కూడా సమావేశాలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అవరోధం ఏర్పడడంతో రాజ్యసభ లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా నాలుగోరోజు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చకు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత నచ్చజెప్పినా సభ్యులు వినిపించుకోలేదు. సభలో తమ నిరసనలు కొనసాగించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే మధ్యాహ్నం సభ ప్రారంభమైనప్పటికీ అదే పరిస్థితి కొనసాగింది. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. విపక్ష సభ్యుల నిరసనల మద్యే ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

**విపక్షాల ప్రధాన డిమాండ్లు**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవరణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలపై వెంటనే చర్చను చేపట్టాలన్న విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎడారి దేశంలో ఇసుక కొరత..

# విదేశాల నుంచి దిగుమతి!



**ఇంటర్నెట్‌డెస్క్:** ఏడారి దేశం అనగానే చటుక్కున గుర్తొచ్చేది సౌదీ అరేబియా ఆ దేశ భూభాగంలో 95 శాతం ఎడారే. అలాంటి దేశంలో ఇసుక కొరత అంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. నిజమే.. సౌదీ అరేబియా ఇతర దేశాల నుంచి ఇసుకను దిగుమతి చేసుకుంటోంది. ఎందుకో తెలుసా..? అక్కడ లభించే ఇసుక నిర్మాణాలకు ఉపయోగపడకపోవడమే. విజన్ 2030లో భాగంగా సౌదీ అరేబియా భారీ కట్టడాలను నిర్మిస్తోంది. వీటికి అవసరమైన ఇసుకను ఆస్ట్రేలియా, చైనా, బెల్జియం దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. సౌదీ ఎదుర్కొంటున్న సమస్య భవిష్యత్‌లో మరిన్ని దేశాలకు వ్యాపించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ఎడారి ఇసుక ఎందుకు పనికిరాదు?**

ఎడారిలో కనుచూపు మేరలో ఇసుకే కనిపిస్తుంది. కానీ, అందులో కొంచెం కూడా నిర్మాణాలకు వినియోగించలేం. ఎందుకంటే.. ఎడారి ఇసుక చాలా మృదువుగా ఉంటుంది. అంతేకాకుండా నిరంతరం వీచే గాలుల వల్ల కోతకు గురై.. ఇసుక రేణువులు గుండ్రంగా మారిపోతాయి. ఇలాంటి ఇసుకను సిమెంట్‌తో కలిపినా గట్టితనం రాదు. నిర్మాణాల్లో కరుకుగా, పలకలుగా ఉండే ఇసుకను వినియోగించడం ఉత్తమం. ఇలాంటి ఇసుక సాధారణంగా నదీ గర్భంలోనూ, సరస్సుల్లోనూ, లేదంటే సముద్ర గర్భంలో దొరుకుతుంది. అయితే, సముద్రంలోని ఇసుక లవణాలు కలిగి ఉండటం వల్ల చాలా మంది నిర్మాణాల్లో వినియోగించేందుకు వెనకడుగు వేస్తుంటారు.

**కీలక ఎగుమతిదారుగా ఆస్ట్రేలియా**

ఓఈసీ (అబ్జర్వేటరీ ఆఫ్ ఎకనామిక్ కాంప్లెక్సిటీ) వరల్డ్ నివేదికల ప్రకారం.. ప్రపంచంలో కీలక ఇసుక ఎగుమతి దేశాల్లో ద్వీపదేశం ఆస్ట్రేలియా నిలిచింది. 2023లో అత్యధికంగా 273 మిలియన్ డాలర్ల విలువైన ఇసుకను విదేశాలకు ఎగుమతి చేసి.. రెండో అతిపెద్ద ఇసుక ఎగుమతిదారు దేశంగా నిలిచింది. తొలి స్థానంలో అమెరికా ఉంది. సౌదీ అరేబియా దాదాపు 140 మిలియన్ డాలర్ల ఇసుకను ఆస్ట్రేలియా నుంచి కొనుగోలు చేసింది. దీనిని ఎర్రసముద్రం, నియోమ్, క్విడ్డియా ప్రాజెక్టులకు వినియోగించింది.

**సౌదీ ఒక్కటే కాదు..!**

కేవలం సౌదీ అరేబియా మాత్రమే ఇసుకను దిగుమతి చేసుకోవడం లేదు. ఆ జాబితాలో యునైటెడ్ ఎమిరేట్స్, ఖతార్ కూడా ఉన్నాయి. ఇటీవల దుబాయ్, అబుదాబి లాంటి నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో భారీ మొత్తంలో ఇసుక కొరత ఏర్పడింది. భవనాలు బలంగా, ఎక్కువకాలం ఉండాలన్న ఉద్దేశంతో నాణ్యమైన ఇసుకను విదేశాల నుంచి దిగుమతి చేసుకొని నిర్మాణాల్లో వినియోగిస్తున్నారు.

**ఇసుక సంక్షోభం.. పెద్ద సమస్యే..!**

ఇసుక సంక్షోభం కేవలం పశ్చిమాసియా దేశాలకే పరిమితం కావడం లేదు. యూఎన్‌ఈపీ నివేదిక ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి 50 బిలియన్ టన్నుల ఇసుకను వినియోగిస్తున్నారు. భారీగా ఇసుక తవ్వకాలు చేపడితే.. కట్టడాలకు వినియోగించే ఇసుక పరిమాణం భవిష్యత్‌లో తగ్గిపోయే అవకాశం ఉంది. దీనినే ఇసుక సంక్షోభంగా నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్య ప్రపంచ దేశాలన్నింటికీ విస్తరించకముందే.. జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు. ఇసుకకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని చెబుతున్నారు. రాళ్లను పిండి చేసి (ఎమ్-శాండ్) కట్టడాల్లో వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

## భారత్-యూకే మధ్య కీలక ట్రేడ్ డీల్



భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యూకే పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ లండన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో మోదీ భేటీ అయ్యారు. ఈ భేటీలో రెండు దేశాల మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. భారత్-యూకేల మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై ఇరుదేశాలూ సంతకాలు చేశాయి. ప్రధాని మోదీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇదరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. కాగా, భారత్-యూకేల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం కోసం జరిపిన చర్చలు ముగిసినట్లు ఇరు దేశాలు మే 6న ప్రకటించిన విషయం తెలిసిందే. 2030 నాటికి ఈ రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేసేదిగా ఈ ఒప్పందం ఉంది. తోలు, పాదరక్షలు, దుస్తులు వంటి ఉత్పత్తుల ఎగుమతిపై పన్నులను తొలగించాలని, బ్రిటన్ నుండి విస్కీ, కార్ల దిగుమతులను చౌకగా మార్చాలని ఈ వాణిజ్య ఒప్పందంలో పొందుపర్చారు. భారత్-యూకేల ఈ ఒప్పందంలో వస్తువులు, సేవలు, ఆవిష్కరణ, మేధో సంపత్తి హక్కులు తదితర అంశాలను ఇందులో ప్రతిపాదించారు. అంతకు ముందు యూకే పర్యటనపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ పర్యటన చాలా దోహదపడుతుందన్నారు. మన ప్రజలకు శ్రేయస్సు, వృద్ధి ఉద్యోగ సృష్టిని పెంచడంపై దృష్టి ఉంటుందని చెప్పారు. ప్రపంచ పురోగతికి బలమైన భారతదేశం-యూకే స్నేహం చాలా అవసరమని తెలిపారు. ఇక్కడి భారతీయ సమాజం నుంచి లభించిన హృదయపూర్వక స్వాగతం తనను కదిలించిందని వెల్లడించారు. భారతదేశ పురోగతి పట్ల వారి అభిమానం మక్కువ నిజంగా నా హృదయాన్ని తాకిందని ప్రధాని ట్వీట్ చేశారు. భారత్-బ్రిటన్ సంబంధాల్లో గురువారం చరిత్రాత్మక రోజు అని ప్రకటించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. చాలా ఏళ్ల కృషి తర్వాత భారత్-బ్రిటన్ మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరగడం సంతోషకరమన్నారు. సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతామని మోదీ చెప్పారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కూడా మోదీ తెలిపారు. భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుందని మోదీ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా సులభతర వాణిజ్య విధానానికి మరింత ఊతం వచ్చిందని వ్యాఖ్యానించారు. 'ఇరుదేశాల మధ్య ఉపాధి కల్పన అవకాశాలు విస్తృతం అవుతాయి. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం' అని మోదీ తెలిపారు.

## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు



**అమృత్‌సర్:** నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లను పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత భద్రతా బలగాలు షాకిచ్చాయి. పంజాబ్ సరిహద్దుల్లో వరుస ఆపరేషన్లు చేపట్టిన బీఎస్‌ఎఫ్ పాక్ నుంచి భారత్ వైపు వచ్చిన ఆరు డ్రోన్లను కూల్చేసింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఆరు డ్రోన్లను అదుపులోకి తీసుకున్నారు. వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజేఐ మావిక్ డ్రోన్‌లు కాగా.. మరో మూడు డ్రోన్లలో మూడు పిస్టల్స్,వాటిల్లో బుల్లెట్లను నింపేందుకు వినియోగించే మ్యాగ్జైన్‌ను, 1.1 కేజీ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్‌ఎఫ్ విభాగం అధికారికంగా ప్రకటించింది. అమృత్‌సర్ జిల్లాలోని మోధే గ్రామం వద్ద రాత్రి సమయంలో ఐదు డ్రోన్లను బీఎస్‌ఎఫ్ జవాన్లు టెక్నాలజీ సాయంతో వాటిని కూల్చేశారు. అక్కడ మూడు తుపాకులు, మూడు మ్యాగజైన్లు,హెరాయిన్ ఉన్న నాలుగు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. టర్న్ టారన్ జిల్లాలోని దాల్ గ్రామం వద్ద పిస్టల్ భాగాలు, మ్యాగజైన్‌ను గుర్తించారు. అటారి గ్రామం వద్ద మరో డ్రోన్‌ను అడ్డుకుని రెండు మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నారు. భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బగా భావిస్తున్నారు. బీఎస్‌ఫ్, పంజాబ్ పోలీసుల సమన్వయంతో ఈ ఆపరేషన్లు జరిగాయి.కాగా, ఇలాంటి ఘటనలు సరిహద్దు భద్రతను మరింత కఠినంగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!



**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణపూర్, సుక్మా, బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో కలిపి మొత్తం 51 మంది ఆయుధాలు వీడారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారని, 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారన్నారు.

బీజాపూర్ జిల్లాలో బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోయారు. వీరిపై రూ.1.15 కోట్ల మేర రివార్డు ఉన్నట్టు ఐజీ వెల్లడించారు. ప్రోత్సాహకంగా వారికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు.

కాంకేర్ జిల్లా ఎస్పీ కల్యాణ్ ఎలిసెల ఎదుట 13 మంది లొంగిపోయారు. వీరిలో మిలటరీ కంపెనీ కమాండర్ మంగులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిపై రూ.62 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

సుక్మా ఎస్పీ కిరణ్ జవాన్ ఎదుట ఐదుగురు లొంగిపోయారు. వీరిపై రూ.6 లక్షల రివార్డు ఉంది. వారిలో కొంతమంది గతంలో పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.

నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ గుడియా ఎదుట నలుగురు మహిళా మావోయిస్టులు సహా ఎనిమిది మంది లొంగిపోయారు. వీరిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరందరిపై రూ.33 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

## లోయలో పడిన బస్సు.. ఐదుగురు మృతి



**మండీ:** హిమాచల్‌లోని మండీలో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. హిమాచల్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌టీసీ)కు చెందిన బస్సు లోయలో పడి, ఐదుగురు మృతిచెందగా, 20 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులంతా ప్రస్తుతం సర్కాఘాట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నదని తెలుస్తోంది. ఈ దుర్ఘటన హిమాచల్‌లోని మండీకి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్కాఘాట్ సబ్-డివిజన్‌లోని మాసెరాన్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్‌టీసీ బస్సు లోయలో పడిపోవడం హృదయ విదారకమైనదని ఆయన పేర్కొన్నారు. బాధితులకు వెంటనే వైద్యసాయం అందించాలని తాను అధికారులను ఆదేశించానని ఆయన తెలిపారు. 'ఈ దుఃఖ సమయంలో, మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను' అని సుఖ్‌విందర్ సింగ్ సుఖు'ఎక్స్' పోస్టులో తెలిపారు. పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం రిలీఫ్ ఆపరేషన్లలో చురుకుగా పాల్గొంది.

## ఏమిటీ థాయ్-కంబోడియా వివాదం: ఆగ్నేయాసియాలో యుద్ధ మేఘాలు ఎందుకంటే..?

**ఇంటర్నెట్‌డెస్క్:** సరిహద్దు గొడవలు, ఆలయాలు, మందుపాతరల ఘర్షణలు కలిసి ఇప్పుడు ఆసియాలో రెండు దేశాలను యుద్ధం ముందు నిలిపాయి. థాయ్‌ల్యాండ్-కంబోడియాలు యుద్ధం అంచుకు రావడం గమనార్హం. అసలు ఈ సరిహద్దు వివాదంతోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఇరు దేశాల మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం ఈ పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌ల్యాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌ల్యాండ్ అంగీకరించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.